Visakha Samacharam
MINI FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 217 విశాఖపట్నం, 11 జూన్ 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రాష్ట్ర రాజకీయ పరిణామాలపై స్వరూపానందేంద్ర హర్షం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదా పీఠం సామాన్య భక్తుల వలన మాత్రమే వృద్ధి చెందిందని పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు అన్నారు. రాష్ట్రంలో మరియు దేశంలో నూతన ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సందర్భంగా స్వామివారు మీడియాతో మాట్లాడారు. శ్రీ శారదా స్వరూప రాజ శ్యామలా అమ్మవారి కృపతో దేశానికి దిశా నిర్దేశం చేసే నరేంద్ర మోడీ మూడవసారి అధికారంలోకి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కేదార్నాథ్, బద్రీనాథ్ లాంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలకు రోడ్డు రవాణా మార్గాలు కల్పించిన మోడీ ప్రమాణ స్వీకారం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. స్వామివారి పుట్టిన జిల్లా శ్రీకాకుళం నుంచి అతి చిన్న వయసులోనే రామ్మోహన్ నాయుడు కేంద్ర కేబినెట్ మంత్రి పదవి సాధించడం చాలా ఆనందంగా ఉ ందని, చంద్రబాబు నాయుడే దీనికి కారణమని అన్నారు. రామ్మోహన్ తండ్రి ఎర్రం నాయుడుకు పీఠంతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో కూటమి విజయం సాధించడం ఆనందంగా ఉందని, చంద్రబాబు, లోకేష్, పవన్ లు ప్రజలు మెచ్చే పాలన చేయాలని ఆశీర్వాదిస్తున్నామన్నారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారి ఆశీస్సులు చంద్రబాబు ప్రభుత్వంకి ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కేంద్రంతో సత్సంబంధాలు కలిగి ఉండి, అనుభవశాలి అయిన చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అమరావతి రాజధాని ప్రకటన తరువాత ఆ ప్రాంతంలో శారదా పీఠం నిర్మాణానికి స్థలం కొనుగోలు చేసామని, త్వరలోనే మంచి ముహూర్తంలో నిర్మాణం ప్రారంభిస్తామని అన్నారు. పీఠం ఎల్లప్పుడూ ధర్మం కోసమే యుద్ధం చేస్తుందని, ఎవర్నీ ఎప్పుడూ చెయ్యి చాచి అడగలేదు అడగదని అన్నారు. ఎన్నో రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు కూడా విశాఖ శ్రీ శారదా పీఠంను దర్శించుకున్నారని మహాస్వామి (మిగతా 2లో)

## ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ



**ఢిల్లీ:** భారత ప్రధానిగా నరేంద్రమోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని సౌత్‌బ్లాక్‌లోని పీఎంఓ కార్యాలయం లో మూడో దఫా తన విధుల్ని మొదలుపెట్టేశారు. ఈ సందర్భంగా రైతులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం చేశారు. దీంతో 9.3 కోట్లమంది రైతులకు రూ.20వేల కోట్ల ఆర్థిక సహాయం అందుతుంది.

"మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయరంగానికి, కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుంది" అని సంతకం చేసిన తర్వాత మోదీ వెల్లడించారు.

ఇదిలా ఉంటే.. సోమవారం మోదీ క్యాబినెట్ తొలి సమావేశం (మిగతా 2లో)

## మోడీ ప్రభుత్వంలో ఏడుగురు మహిళా మంత్రులు

న్యూఢిల్లీ : మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. 72 మంది మంత్రులతో కొత్త కేబినెట్‌తో మూడోసారి కొత్త ప్రభుత్వం ఏర్పడింది. అయితే 72 మంది మంత్రుల్లో కేవలం 7గురే మహిళా మంత్రులున్నారు. గత ప్రభుత్వంలో పదిమంది మహిళా మంత్రులు ఉంటే.. ఈసారి ఏడుగురికి తగ్గడం గమనార్హం. ఇక గత ప్రభుత్వాల్లో మంత్రులుగా పనిచేసిన ఐదుగురికి మళ్లీ కొత్త కేబినెట్ చోటు దక్కింది. ఇద్దరు మాత్రం తొలిసారి మంత్రి పదవులు దక్కాయి.


గతంలో ఆర్థిక, రక్షణ మంత్రిత్వశాఖ నిర్వహించిన నిర్మలాసీతారామన్‌కి కొత్త కేబినెట్‌లో మరోసారి మంత్రి పదవి దక్కింది.

జార్ఖండ్‌లోని కోడెర్మా ఎంపీగా రెండుసార్లు గెలిచిన



అన్నపూర్ణ దేవి కూడా మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈమె గత ప్రభుత్వంలో విద్యాశాఖా సహాయ మంత్రిగా పనిచేశారు. (మిగతా 2లో)

## నేడు చంద్రబాబును శాసనసభాపక్ష నేతగా ఎన్నుకోనున్న కూటమి ఎమ్మెల్యేలు



ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి చరిత్రలో నిలిచిపోయే విజయం సాధించడం తెలిసిందే. ఏపీలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 175 కాగా... కూటమి ప్రభంజనం సృష్టిస్తూ ఏకంగా 164 స్థానాల్లో జయభేరి మోగించింది. టీడీపీ 135, జనసేన 21, బీజేపీ 8 స్థానాల్లో గెలిచాయి.

ఈ నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబు జూన్ 12న ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీనికి ముందుగా, మంగళవారం చంద్రబాబును కూటమి ఎమ్మెల్యేలు శాసనసభాపక్ష నేతగా ఎన్నుకోనున్నారు.

కూటమి తరఫున గెలిచిన 164 మంది ఎమ్మెల్యేలు రేపు విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్ లో సమావేశం కానున్నారు. ఈ కీలక భేటీ ఉదయం 9.30 గంటలకు జరగనుంది. చంద్రబాబును కూటమి నేతగా ఎన్నుకున్న అనంతరం... ఎమ్మెల్యేలు ఆ మేరకు గవర్నర్ కు లేఖ అందజేయనున్నారు.

ఈ లాంఛనం ముగిసిన అనంతరం, ప్రభుత్వం ఏర్పాటు చేయాలని చంద్రబాబును గవర్నర్ కోరనున్నారు.

## అనకాపల్లి నూకాంబిక అమ్మవారి సేవలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సోమవారం అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్నారు. కూటమి విజయం సాధించాక తొలుత తాను నూకాంబికను దర్శించుకున్నాకే తను ఎమ్మెల్యేగా పోటీ చేసినపిఠాపురం వెళతానని ఎన్నికల ప్రచారంలో ఆయన వెల్లడించారు. తాను అనుకున్న విధంగానే విమానం లో విశాఖ ఎయిర్పోర్టుకు చేరుకుని అనంతరం ఆయన అనకాపల్లి విశాఖ వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనం తరం ప్రత్యేక పూజలు జరిపించి, పవన్ కళ్యాణ్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పవన్‌కు (మిగతా 2లో)

## రామోజీరావుకు భారతరత్న ప్రదానం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనాడు సంస్థల అధినేత గొప్ప మానవతావాది స్వర్గీయ సిహెచ్ రామోజీరావు మృతి దేశ మీడియా రంగానికి తీవ్ర నష్టమని ఏయూ పూర్వపు రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు అన్నారు. ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఏయూ జర్నలిజం విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా రామోజీరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సామాన్య జీవితం నుంచి అత్యంత ఉన్నత స్థితికి స్వయంకృషితో ఎదిగి అనేక లక్షల మందికి ఉద్యోగ భృతి కల్పించి అటు మీడియా రంగంలోనూ, యిటు వ్యాపార రంగంలోనూ తనకంటూ ఒక చరిత్రను సృష్టించుకున్న మహా మనిషి రామోజీరావని కొనియాడారు. భారత మీడియా రంగంలో ఆయన చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం స్పందించి "భారతరత్న" ను ప్రదనం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా ప్రతి నిరుద్యోగికి, యువతకు ఉపాధిని కల్పించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తనవంతు కృషి చేసిన రామోజీరావు చిరస్మరణీయుడు అని పేర్కొన్నారు. ఆచార్య డివిఆర్ మూర్తి మాట్లాడుతూ ఈనాడు దినపత్రిక ను స్థాపించి ప్రతి పేదవాని ముంగిటకు వార్తలను చేరవేసే బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టిన రామోజీరావు అంచెలంచలుగా ఎదిగి తన మీడియాతో రాష్ట్ర దేశ రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లారని, అటువంటి వ్యక్తి మన తెలుగువాడవడం మనకు గర్వకారణం అని ప్రస్తుతం విద్యార్థులు నిరుద్యోగ యువత కు అతని జీవితం మార్గదర్శనమని పేర్కొన్నారు. ఆచార్య చల్లా రామకృష్ణ మాట్లాడుతూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసినప్పుడు ఆయనతో మంచి అనుబంధంగా ఏర్పడిందని, అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు (మిగతా 2లో)

## ఎస్‌సి/ఎస్‌టి యువత నుండి దరఖాస్తులకై కేంద్రం ఆహ్వానం

**విజయవాడ, (పీఐబీ):** విశాఖపట్నం వద్ద గల నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్ ఫర్ ఎస్‌సి/ఎస్‌టి, ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌ల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఎస్‌సి/ఎస్‌టి, ఉద్యోగార్థులకు కోచింగ్/ట్రైనింగ్ ఇవ్వడానికి ఆయా సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఇతర రెక్రూటింగ్ ఏజెన్సీలు చేపట్టే గ్రూప్ సి మరియు తత్సమాన పోస్టుల కోసం నిర్వహించే వివిధ పరీక్షలలో పోటీపడే విధంగా అభ్యర్థులను తీర్చిదిద్దాల్సి ఉంటుంది. ఈ ప్రత్యేక కోచింగ్ పథకం కింద పన్నెండు నెలల పాటు అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

ఈ క్రమంలో ఈ పథకంలో ఎంపిక అయిన శిక్షణా సంస్థకు ఒక్కో అభ్యర్థికి రూ.1200 చొప్పున అందజేస్తారు. జూలై 1, 2024 నుంచి ఈ తరగతులు ప్రారంభం కానున్నాయి. ఆసక్తి గలవారు జూన్ 15, 2024లోగా తమ దరఖాస్తు పంపాల్సి ఉంటుంది. తదుపరి మార్గదర్శకాలు కోసం మీరు ఈ కార్యాలయం లేదా ఎన్‌సీఎస్‌సీ వైజాగ్ ఫేస్‌బుక్‌ని సంప్రదించగలరు.

## నేడు ఫిషింగ్ హార్బర్‌లో గంగమ్మ పండుగ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి సంవత్సరం విశాఖ ఫిషింగ్ హార్బర్ లో గంగమ్మ తల్లి పండగ ఉత్సవం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ గా వస్తుంది. ఈ సంవత్సరం మంగళవారం గంగమ్మ తల్లి పండగ ఉత్సవం నిర్వహించడం జరుగుతుంది. మత్స్యకారులకు వేట విరామ సమయం ముగిసి తిరిగి చేపల వేట ప్రారంభించే ముందు గంగమ్మ కు పసుపు కుంకుమలతో మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. రేపు ఉదయం 4 గంటల నుంచి గంగమ్మ తల్లి కి పూజలు 8 గంటలవరకు జరుగును . అనంతరం భక్తులకు దర్శనం చేసుకోటానికి ఏర్పాట్లు జరిగినవి . 15-06-2024 ఉదయం నుంచి సముద్రం లో ఫిషింగ్ బోటులు వేటకు వెళ్లడం జరుగును . కావున ప్రజలందరూ ఈ పండగ ఉత్సవం లో పాల్గొనాల్సింది గా వినయ పూర్వకంగా కోరారు.

## స్మృతివనం వద్ద రామోజీకి వీడ్కోలు.. అంత్యక్రియలు పూర్తి



రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. రామోజీ ఫిల్మ్ సిటీలోని స్మృతి వనం వద్ద రామోజీరావుకు కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రముఖులు కడసారి వీడ్కోలు పలికారు. రామోజీరావు కుమారుడు కిరణ్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అధికారిక లాంఛనాల మధ్య, పోలీసుల గౌరవ వందనంతో రామోజీ అంత్యక్రియలు పూర్తయ్యాయి. రామోజీ అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు ఆయనకు కన్నీటితో వీడ్కోలు పలికారు. అంత్యక్రియలకు రామోజీ సంస్థల ఉద్యోగులు వందలాదిగా తరలివచ్చారు. అంతిమ సంస్కారాల్లో కిషన్ రెడ్డి, బండి సంజయ్, నారా లోకేశ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, నామా నాగేశ్వరరావు, వి.హనుమంతరావు, కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, సుజనా చౌదరి, జూపల్లి కృష్ణారావు, అరికెపూడి గాంధీ, వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

**రామోజీ పాడె మోసిన చంద్రబాబు**

రామోజీరావు అంత్యక్రియలకు టీడీపీ అధినేత చంద్రబాబు హాజరయ్యారు. రామోజీ నివాసం నుంచి సాగిన యాత్రలో పాల్గొని పాడె మోశారు. స్మృతివనం వద్ద రామోజీకి కడసారి వీడ్కోలు పలికారు. పూలతో రామోజీ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. కాగా, రామోజీ అంతిమయాత్ర స్మారక కట్టడం వరకు చేరుకుంది.

అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. స్మారక కట్టడం వద్దకు రామోజీ అభిమానులు, రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది భారీగా చేరుకున్నారు. తెలంగాణ మంత్రి తుమ్మల, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, నామా నాగేశ్వరరావులతో పాటు సినీ ప్రముఖులు బోయపాటి శ్రీను, సురేశ్ బాబు తదితరులు రామోజీ అంత్యక్రియలకు హాజరయ్యారు.

**రామోజీ అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రముఖులు**

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు అంత్యక్రియల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున రామోజీ



తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సంతాపం తెలిపారు.

రామోజీ అంత్యక్రియల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన నారా లోకేశ్, బీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, నామా నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, సుజనా చౌదరి, జూపల్లి కృష్ణారావు, అరికెపూడి గాంధీ, వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు. అంత్యక్రియలకు హాజరైన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు.. రామోజీరావు పాడె మోశారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## రాష్ట్ర రాజకీయ పరిణామాలపై స్వరూపానందేంద్ర హర్షం

వారు అన్నారు.

ఉన్నది ఉన్నట్లు మాట్లాడడం మాత్రమే తెలుసు తప్ప ఒకరి తరపున మాట్లాడడం తెలియదని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అమ్మవారి ఆశీస్సులు, పీఠం సహాయ సహకారాలు వారితో ఉంటాయని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిత్యం యజ్ఞ యాగాదులు నిర్వహిస్తామని స్వామి తెలిపారు.

## ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ

జరిగింది. పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటుచేయాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్మును అభ్యర్థించారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ జరగబోయే సమావేశాల ప్రారంభం రోజున రెండు సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ ప్రభుత్వ దార్శనికత, ప్రాధాన్యతలను పేర్కొంటారు. 2014, 2019 ఎన్నికల్లో విజయం తర్వాత రెండుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. తాజా ఎన్నికల్లో కూటమి విజయదుందుభితో వరసగా మూడోసారి పీఠమెక్కిన ఘనత సాధించారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత దేశంలో వరసగా మూడోసారి ప్రధాని అయిన ఘనతను సొంతం చేసుకున్నారు. తాజా కేంద్ర సర్కార్ 71 మంది మంత్రులతో కొలువుదీరింది. అందులో 30 మంది క్యాబినెట్ మంత్రులుగా ఉన్నారు.

## మోడీ ప్రభుత్వంలో ఏడుగురు మహిళా మంత్రులు

ఉత్తరప్రదేశ్‌లో మిత్రపక్షపార్టీ అయిన అప్నాదళ్ (సోనీలాల్) పార్టీ అధినేత్రి అనుప్రియా పటేల్‌కి కూడా మంత్రి పదవి దక్కింది. ఈమె ఆదివారం కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈమె మోడీ మొదటిసారి ప్రధాని అయినప్పుడు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. రెండో ప్రభుత్వ హయాంలో వాణిజ్యం, పరిశ్రమల శాఖ ఆసహాయ మంత్రిగా ఉన్నారు.

మహారాష్ట్ర బిజెపికి చెందిన మరో సీనియర్ నాయకుడు ఏక్‌నాథ్ ఖడ్సే కోడలు రక్షా ఖడ్సేకి మంత్రి పదవి దక్కింది. ఆదివారం ఈమె కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈమె గతంలో సర్పంచ్‌గా, జిల్లా పరిషత్ సభ్యురాలిగా కూడా పనిచేశారు.

కర్ణాటక నుంచి రెండుసార్లు బిజెపి ఎంపీగా గెలిచిన శోభా కరంద్లాజే కూడా కేంద్ర సహాయ మంత్రి పదవి దక్కింది. ఈమె గత ప్రభుత్వంలో కూడా ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖల సహాయ మంత్రిగా ఉన్నారు. ఈమె 2024 సార్వత్రిక ఎన్నికల్లో బెంగళూర్ నార్త్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు.

మధ్యప్రదేశ్‌లోని ధార్ ఎంపీ స్థానం నుంచి రెండుసార్లు గెలిచిన సావిత్రి ఠాకూర్ కూడా కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. మోడీ ప్రభుత్వ హయాంలో ఈమెకు మంత్రి పదవి దక్కడం ఇదే తొలిసారి.

మధ్యప్రదేశ్‌లోని భావ్‌నగర్ ఎంపీగా నిముబెన్ భంబనియా (57) కూడా తొలిసారి కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈమెకు మంత్రి పదవి దక్కడం ఇదే తొలిసారి.

### అనకాపల్లి నూకాంబిక అమ్మవారి సేవలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్

అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందు ఘనంగా స్వాగతం పలికారు. అనకాపల్లి వస్తున్నట్టు ఎటువంటి ప్రచారం జరగకుండా ఎలాంటి ఆర్భాటం లేకుండానే పవన్ టూర్ సాగింది. పార్టీ నేతల్నీ తనతో రావద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , ప్రగడ నాగేశ్వరరావు, మల్ల సురేంద్ర, గొంతిన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు భారతరత్న ప్రదానం చేయాలి

ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, స్వర్గీయ రామోజీరావు మృతి వలన భారతదేశం ఒక మీడియా దిగ్గజాన్ని కోల్పోయిందని, మీడియా రంగంలో ఉత్తరాది రాష్ట్రాలు ఆదిపత్యం చెలాయిస్తున్న రోజుల్లో దక్షిణాది వైపు తొంగిచూసే విధంగా పటిష్టమైన మీడియా వ్యవస్థ ఏర్పాటు చేసి, ప్రతి సామాన్యుని వ్యధలను కథనాలుగా ప్రచురించి అనేక సమస్యల పరిష్కారాన్ని కృషి చేశారని, సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడుతూ, తెలుగు భాషను శాశ్వతంగానూ సజీవంగాను ఉంచేందుకు తన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కృషి చేసిన చెరుకూరి రామోజీరావు చిరస్మరణీయులని కొనియాడారు. జర్నలిజం విభాగాధిపతి ఆచార్య వినయ్ కుమార్ మాట్లాడుతూ, పత్రికా రంగం లో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత రామోజీరావు కే స్వంతం అన్నారు. స్టూడెంట్ యునైటెడ్ నెట్వర్క్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ బసవ కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఎంతో మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను భారత జర్నలిజం రంగానికి పరిచయం చేసిన ఖ్యాతి ఆయనకే దక్కుతుందని అన్నారు. అనంతరం వక్తలందరూ స్వర్గీయ రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొయ్య రామకృష్ణ విద్యార్థి సంఘం నాయకులు పవన్ కుమార్ విద్యార్థి సేన ఏయు ఇంచార్జ్ కంటమరెడ్డి సూర్యనారాయణ నాయకులు ముల్లు మహేష్, విసినిగిరి నాగరాజు, సాయి, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఘనంగాబాలకృష్ణ జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్ ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో సోమవారం బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ సభ్యుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి సభ్యులందరికీ పంపిణీ చేసిన అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ బాలకృష్ణ చిన్న వయసులోనే చలనచిత్ర రంగ ప్రవేశం చేశారని 1974లో తాతమ్మ కల చిత్రం ద్వారా ప్రవేశించారని సినీ పరిశ్రమలో అడుగు పెట్టారన్నారు నేటికీ 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈరోజు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని, కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వారసుడిగా అతను చేపట్టిన పాత్రలను తాను కూడా చేసి ప్రేక్షకుల మన్ననలు పొందారన్నారు. అంతేకాకుండా ప్రజా జీవితంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేసి హిందూపూర్ నుంచి మూడుసార్లు శాసనసభ్యులు ఎన్నికై హ్యాట్రిక్ సాధించడమే గాక ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూనే రాష్ట్ర సమస్యలపై కూడా పోరాటం చేస్తున్న ధైర్యశాలి బాలకృష్ణ అతనికి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఆనందంగా అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని శ్రీ నూకాంబిక అమ్మవారిని వేడుకుంటూ మరిన్న పాత్రలు పోషించే విధంగా అమ్మవారి దీవెనలు ఉండాలని కోరుకుంటూ బాలకృష్ణ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పాలిమేర నాయుడు పెతకంశెట్టి శ్రీనివాసరావు శిలపరిశెట్టి భాస్కరరావు దూలం ప్రసాదు వేగి రాము శిలపరిశెట్టి శ్రీనివాసరావు సూరి నాయుడు భాస్కరరావు గంగరాజు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఐసీసీతో నాలుగేళ్లు భాగస్వామం పునరుద్ధరించిన సీగ్రామ్ రాయల్ స్టాగ్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సీగ్రామ్ రాయల్ స్టాగ్ మరొక నాలుగేళ్ల కోసం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)తో తన సంబంధాన్ని విస్తరించింది, క్రికెట్ తో క్రీడల అంతర్జాతీయ అభిమానుల వర్గంతో బ్రాండ్ కు గల నిబద్ధతను శక్తివంతం చేసింది. 2027 చివరి వరకు కొనసాగే ఈ భాగస్వామం వెస్ట్ ఇండీస్ యుఎస్ఏలో జరిగే ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ తో అధికారిక మద్దతుదారుగా రాయల్ స్టాగ్ హోదాను విస్తరించింది. బ్రాండ్ 2018 నుండి 2023 మధ్య ఐసీసీతో విజయవంతమైన అయిదేళ్ల భాగస్వామ్యం తరువాత ఈ విస్తరణ జరిగింది. క్రికెట్ ఎల్లప్పుడూ రాయల్ స్టాగ్ కోసం కీలకమైన వినియోగదారులు నిమగ్నమవడానికి ఐసీసీతో బ్రాండ్ తో ప్రపంచ ఉత్తమమైన క్రికెటర్స్ రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ లతో నిరంతర సంబంధానికి మూలస్థంభంగా నిలిచింది. దేశవ్యాప్తంగా లక్షలాది క్రికెట్ ఫ్యాన్స్ కు ప్రియమైన బ్రాండ్ గా మిగిలింది. ఐసీసీతో బ్రాండ్ సంబంధంపై, కార్తీక్ మోహింద్ర, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, పెర్నాడ్ రికార్డ్ ఇండియా ఇలా అన్నారు, "రాయల్ స్టాగ్ ఎల్లప్పుడూ తన బ్రాండ్ సిద్ధాంతం 'లివ్ ఇట్ లార్జ్' సిద్ధాంతాన్ని అనుసరించింది, ప్రజలు పెద్ద కలలు కని మరియు తమ సొంత అదృష్టానికి తామే బాధ్యులుగా ప్రేరేపించింది. క్రికెట్ తో మా ప్రయాణం 2000లో ప్రారంభమైంది అప్పటి నుండి మేము క్రీడతో మా సంబంధాన్ని శక్తివంతం చేసాం, దేశంలో క్రికెట్ అభిమానులపై భారీగా ప్రభావం కలిగించాం. ఐసీసీతో మా ఆనందకరమైన భాగస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి మేము సంతోషిస్తున్నాం ఎందుకంటే ప్రతి చోట క్రికెట్ ప్రేమికులకు 'లివ్ ఇట్ లార్జ్' అనుభవాన్ని అందచేయడాన్ని కొనసాగించడానికి బ్రాండ్ కు వీలు కల్పించిందన్నారు. అనంతరం ఐసీసీ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, అనురాగ్ దహియా ఇలా అన్నారు: "ఐసీసీ మరొక నాలుగేళ్ల వరకు రాయల్ స్టాగ్ తో తన భాగస్వామ్యాన్ని విస్తరించడానికి ఆనందిస్తోంది. అభిమానుల అనుభవాన్ని పునర్నిర్వచించడంలో మరియు ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా క్రీడకు ప్రజలను మరింత దగ్గర చేయడంలో కలిసి పని చేయడానికి, వారి రంగంలో అంతర్జాతీయ నాయకుడైన రాయల్ స్టాగ్ వంటి బ్రాండ్ తో మేము భాగస్వామిగా ఉన్నందుకు నేను ఎంతో ఆనందిస్తుమన్నారు.

# మన ఆంధ్ర మన ఏపీఎల్ నూతన లోగో ఆవిష్కరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రా ప్రీమియర్ లీగ్ తమ మూడవ ఎడిషన్ ను " మన ఆంధ్ర మన ఏపీఎల్ " గీతం మరియు నూతన లోగోతో అద్భుతమైన టోర్నమెంట్ ప్రదారాన్ని ఈరోజు విశాఖపట్నంలో ఆవిష్కరించారు. ఈసారి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో ఆరు జట్లు, 19 మ్యాచ్ లు మరియు 120 మంది క్రీడాకారులతో నిర్వహిస్తున్నారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ మ్యాచ్ లను జూన్ 30వ తేదీ నుంచి జులై 13 వ తేదీ వరకు విశాఖపట్నం మరియు కడప నగరాలలో నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మ్యాచ్ లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఆంధ్రా క్రీడాకారులు తమ క్రికెట్ నైపుణ్యతలను ప్రాంతీయ స్థాయిలో ప్రదర్శించుకొనుటకు ఒక వేదిక కల్పించుట మరియుAPL నకు




అంతర్జాతీయ గుర్తింపును సాధించుట ఆంధ్రా ప్రీమియర్ లీగ్ లక్ష్యం.

ఈరోజు విశాఖపట్నంలో నిర్వహించిన అధికార కార్యక్రమంలో, ఏపీఎల్ పాలక మండలి టోర్నమెంట్ ప్రచారంలో భాగంగా " మన ఆంధ్ర మన ఏపీఎల్ " గీతం మరియు సరికొత్త లోగోను ఆవిష్కరించి, టోర్నమెంట్ ఫైనల్ షెడ్యూలును ప్రకటించినది. ఈ ఆవిష్కరణ ఉత్సవంలో ఏపీఎల్ పాలక మండలి సభ్యులు శ్రీ మాంకో ఫెర్రర్, చైర్మన్, ఏసీఏ ఎస్ఆర్. గోపీనాద్ రెడ్డి, మెంబర్ & కార్యదర్శి, ఏపీఎల్ , ఏపీ. చలం, మెంబర్ & కోశాధికారి, ఏపీఎల్, జితేంద్ర నాద్ శర్మ, మెంబర్ & అపెక్స్ కౌన్సిల్ సభ్యులు, ఏసీఏ, వి.మురళీమోహన్, సభ్యులు, ఏసీఏ మరియు డి.ఆస్కార్ వినోద్, సభ్యులు, ఏసీఏ పాల్గొన్నారు.

క్రికెట్ ఆట మాదిరిగానే ఈ ప్రచార కార్యక్రమం కూడ అత్యంత పుల కరింపు (దిల్) కలిగిసుందని నిర్వాహకులు అన్నారు. ప్రధానంగా మన ఆంధ్ర మాన్ ఏపీఎల్ అనే ట్యాగ్ లైన్ క్రికెట్ పట్ల ఆంధ్ర అభిరుచిని ప్రతిబింబిస్తుంది అన్నారు. అంతేకాక ఆకర్షణీయ రంగులతో సరికొత్తగా రూపొందిన లోగో ప్రాంతీయ క్రికెట్ ఆసక్తిని ప్రదర్శిస్తుంది.

# ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానికంగా గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పార్టీ కి చెందిన హిందూపురం శాశన సభ్యులు, సినీ హీరో నందమూరి బాలకృష్ణ 64 వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమం లో పాల్గొన్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కేక్ ను కత్తిరించి బాలయ్య అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దివంగత నందమూరి తారకరామారావు నుండి సినీ రంగాన్ని వారసత్వం గా తీసుకొన్న బాలకృష్ణ తండ్రి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందారన్నారు.



తెలుగుదేశం పార్టీ నుండి హిందూపురం ఎం ఎల్ ఏ గా పోటీ చేసి గెలిచి హేట్రిక్ విజయం నమోదు చేసారన్నారు. తన తల్లి బసవతారకం పేరిట కేన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేసి రోగులకు అత్యాధునికమైన వైద్య సేవలు అందిస్తూ సేవా తత్పురుడిగా గుర్తింపు పొందారన్నారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, కొక్కిరి అప్పన్న, పుక్కిళ్ల లక్ష్మీ కుమారి, జి పోలిరాజు, వి పోతురాజు, పి నర్సింగరావు, నర్సయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా నందమూరి బాలయ్య పుట్టినరోజు వేడుకలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నటసింహం నందమూరి బాలయ్య బాబు 64.వ.పుట్టినరోజు సందర్భంగా పార్వతీపురం పట్టణ నందమూరి సేవా సంఘం అధ్యక్షులు యడ్ల శ్రీను ఆధ్వర్యంలో పార్వతీపురం పాత బస్టాండ్ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేసి నందమూరి అభిమానులు సంబరములు జరుపుకున్నారు. పేదలకు అన్న సమారాధన చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ నందమూరి అభిమాని బార్నాల సీతారాం కేక్ కట్ చేసి అభిమానులందరికీ స్వీట్స్ తినిపించారు. అక్కడ ఉన్న అభిమానులంతా జై బాలయ్య జై జై బాలయ్య అనే నినాదంతో హోరెత్తించారు.

వారి నాన్న, బావ ముఖ్యమంత్రిలుగా ఉన్న నిరాడంబరతో ఉన్నారని అన్నారు. సినీ,రాజకీయ,ప్రజాసేవలో ఆయన కాయనే సాటి అన్నారు పట్టణ నందమూరి అభిమానులు కూడా తనదైన శైలిలో ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మజ్జి కృష్ణారావుగారు సీనియర్ నందమూరి అభిమానులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రులు, శాఖలు

**ఢిల్లీ:** భాజపా సీనియర్ నేత నితిన్ గడ్కరీకి మరోసారి రోడ్లు, రవాణా శాఖ కేటాయించారు. అజయ్ తంమ్టా, హర్ష్ మల్హోత్రా రోడ్లు, రవాణా శాఖ సహాయ మంత్రులుగా నియమితులయ్యారు. మోదీ 2.0లో విదేశీ వ్యవహారాల బాధ్యతలను చేపట్టిన జై శంకర్‌కు మళ్లీ అదే శాఖ బాధ్యతలను అప్పగించారు. ఆర్థిక శాఖ బాధ్యతలను మళ్లీ నిర్మలమ్మకే ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల నుంచి రామ్మోహన్ నాయుడికి పౌరవిమానయాన బాధ్యతలు అప్పగించారు. ప్రధాని మోదీతో పాటు 71 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.

**ఇతర మంత్రుల శాఖలు ఇవే..**

1. రాజ్‌నాథ్ సింగ్ (భాజపా)- రక్షణ శాఖ
2. అమిత్ షా (భాజపా)- హోంమంత్రిత్వ శాఖ
3. నితిన్ గడ్కరీ (భాజపా)- రోడ్లు, రహదారులు
4. జగత్ ప్రకాశ్ నడ్డా (భాజపా)- ఆరోగ్యశాఖ
5. శివరాజ్ సింగ్ చౌహాన్ (కొత్త) (భాజపా)- వ్యవసాయం, రైతు సంక్షేమం
6. నిర్మలా సీతారామన్ (భాజపా)- ఆర్థికశాఖ
7. సుబ్రహ్మణ్యం జైశంకర్ (భాజపా)- విదేశీ వ్యవహారాలు
8. మనోహర్ లాల్ ఖట్టర్ (కొత్త) (భాజపా)- విద్యుత్, గృహనిర్మాణశాఖ
9. హెచ్.డి. కుమారస్వామి (కొత్త) (జేడీఎస్)- భారీ పరిశ్రమలు ఉక్కు
10. పీయూష్ వేద్ ప్రకాశ్ గోయల్ (భాజపా)- వాణిజ్యం మరియు పరిశ్రమలు
11. ధర్మేంద్ర ప్రధాన్ (భాజపా) - విద్యాశాఖ
12. జీతన్ రామ్ మాంఝి (కొత్త) (హెచ్ఏఎం) - సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు
13. రాజీవ్ రంజన్ (లలన్)సింగ్ (కొత్త) (జేడీయూ) - పంచాయితీరాజ్ వగైరా
14. సర్బానంద్ సోనోవాల్ (భాజపా)- పోర్టులు ఓడరేవులు జలరవాహా
15. వీరేంద్ర కుమార్ (భాజపా)- సామాజిక న్యాయం సాధికారిత
16. కింజరాపు రామ్మోహన్ నాయుడు (కొత్త) (తెదేపా) - పౌర విమానయాన శాఖ
17. ప్రహ్లాద్ వెంకటేష్ జోషి (భాజపా) - వినియోగదారులు వ్యవహారాలు, ఆరోగ్యం ప్రజాపంపిణీ
18. జుయెల్ ఓరం (కొత్త) (భాజపా) - గిరిజన వ్యవహారాలు
19. గిరిరాజ్ సింగ్ (భాజపా) - టెక్స్‌టైల్స్
20. అశ్వినీ వైష్ణవ్ (భాజపా) - సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ, రైల్వేలు
21. జ్యోతిరాదిత్య సింధియా (భాజపా) - కమ్యూనికేషన్లు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి
22. భూపేంద్ర యాదవ్ (భాజపా) - పర్యావరణం, అడవులు, వాతావరణం
23. గజేంద్రసింగ్ షెకావత్ (భాజపా)- కల్చర్, టూరిజం
24. అన్నపూర్ణాదేవి (భాజపా) - మహిళా శిశు సంక్షేమం
25. కిరణ్ రిజిజు (భాజపా) - పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాలు
26. హర్దీప్ సింగ్ పూరి (భాజపా) - పెట్రోలియం సహజ వాయువు
27. మనసుఖ్ ఎల్. మాండవీయ (భాజపా) - కార్మిక, ఉపాధికల్పన, యువజన వ్యవహారాలు, క్రీడలు
28. గంగాపురం కిషన్ రెడ్డి (భాజపా) - బొగ్గు, గనులు
29. చిరాగ్ పాస్వాన్ (ఎలేపీ-పాస్వాన్) - ఫుడ్ ప్రాసెసింగ్
30. సి.ఆర్.పాటిల్ (భాజపా)- జలశక్తి

**సహాయ మంత్రులు (స్వతంత్ర హోదా)..**

31. రావ్ ఇంద్రజిత్ సింగ్ (భాజపా)- గణాంకాలు (ఇండిపెండెంట్ ఛార్జి
32. జితేంద్రసింగ్ (భాజపా)- ప్లానింగ్
33. అర్జున్ రామ్ మేఘ్ వాల్ (భాజపా)- న్యాయశాఖ
34. ప్రతాప్ రావ్ గణపత్‌రావ్ జాదవ్ (శివసేన)- ఆయుష్
35. జయంత్ చౌధరి (ఆర్ఎల్డీ)- స్కిల్ డెవలప్‌మెంట్

**సహాయ మంత్రులు**

36. జితిన్ ప్రసాద్ - వాణిజ్యం పరిశ్రమలు (సహాయమంత్రి)
37. శ్రీపాద్ యశోనాయక్ - పవర్
38. పంకజ్ చౌదరి - ఫైనాన్స్
39. క్రిషన్ పాల్ - సహకారం
40. రాందాస్ అథవాలే - సామాజిక న్యాయం
41. రాంనాథ్ ఠాకూర్- వ్యవసాయం రైతుసంక్షేమం
42. నిత్యానంద రాయ్- హోం
43. అనుప్రియ పటేల్- ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం
44. సోమన్న- జలశక్తి, రైల్వేలు
45. డా. చంద్రశేఖర్ పెమ్మసాని- (టీడీపీ) గ్రామీణాభివృద్ధి
46. ఎస్.పి.సింగ్ భగేల్ - మత్స్య, పశుసంక్షేమం
47. శోభా కరాండ్లజే - సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు
48. కీర్తి వర్ధన్‌సింగ్- పర్యావరణం, అడవులు
49. బి.ఎల్.వర్మ - సివిల్ సప్లై
50. శంతను ఠాకూర్ - ఓడరేవులు
51. సురేష్ గోపి - పెట్రోలియం, టూరిజం
52. డా. ఎల్.మురుగన్- సమాచార ప్రసారశాఖ
53. అజయ్ తంటా- జాతీయ రహదారులు
54. బండి సంజయ్ కుమార్- హోం
55. కమలేష్ పాస్వాన్- గ్రామీణాభివృద్ధి
56. భాగీరథ్ చౌదరి- వ్యవసాయం
57. సతీష్ చంద్రదుబే- బొగ్గు, గనులు
58. సంజయ్ సేథ్- రక్షణశాఖ
59. రవనీత్ సింగ్- ఫుడ్ ప్రాసెసింగ్, రైల్వేలు
60. దుర్గాదాస్ హుయికీ- గిరిజన వ్యవహారాలు
61. రక్షా నికిల్ ఖడ్సే- యువజన వ్యవహారాలు, క్రీడలు
62. సుకాంత మజుందా- విద్యా
63. సావిత్రి ఠాకూర్- మహిళ శిశు సంక్షేమం
64. టొక్కం సాహు- హౌసింగ్
65. రాజ్ భూషణ్ చౌదరి- జలశక్తి
66. భూపతిరాజు శ్రీనివాస వర్మ- భారీ పరిశ్రమలు, ఉక్కు
67. హర్ష్ మల్‌హోత్ర- కార్పొరేట్ వ్యవహారాలు
68. నిమోబెన్ జయంతి భయ్ బంభానియ- వినియోగదారులు వ్యవహారాలు
69. మురళీధర్ మహోల్- సహకారం విమానయానం
70. జార్జి కురియన్- మైనార్టీ వ్యవహారాలు
71. పవిత్ర మార్గరేట- విదేశీ వ్యవహారాలు, టెక్స్‌టైల్స్

# విశాఖ సమాచారమ్

మంగళవారం 11-06-2024


## మనిషి జీవితానికి అర్థం, పరమార్థం ఎప్పుడు చేకూరుతుంది

పుట్టుట గిట్టుట కొరకే - మహాయోగైనా, భోగైనా మహారాజైనా, నిరుపేదైనా మహా పండితుడైనా, పామరుడైనా...

పుట్టిన ప్రతి ఒక్కరూ... అనంత కాలగర్భంలో కలిసిపోవలసిందే!

ఈ ప్రకృతి నియమానికి ఎవ్వరూ. అతీతులు కారన్నది మనకు తెలిసిన విషయమే!

అయితే మనిషి పుట్టినప్పటి నుండీ చనిపోయేవరకూ ఎలా జీవించాడన్నదే ముఖ్యం గానీ, ఎలాగూ చనిపోతాం కదా జీవించినంతకాలం నిరాశతో క్రుంగి కృశించిపోవడానికి మాత్రం కాదు.

జీవితమంటే ఏమిటో, ఎలా జీవించాలో, ఈ జీవితానికి ఎలా ముగింపు పలకాలో నదీమతల్లి మనకు నేర్పుతుంది. ఎక్కడో పుట్టిన నది కొండకోనల్ని దాటుకుంటూ, పంట పొలాల్ని పరిపుష్టి గావిస్తూ, జనజీవనానికి ఆధారంగా నిలుస్తూ, ఉత్సాహంగా పరవళ్ళుతొక్కుతూ, ఆఖరికి ఆనందంగా అనంత సాగరంలో కలిసిపోతుంది. నదీమ తల్లిలా మనం కూడా కష్టనష్టాలనే కొండకోనల్ని దాటుకుంటూ, మన జీవితాలను ప్రయోజనాత్మకంగా తీర్చిదిద్దుకుంటూ, మన చుట్టూ ఉన్నవారికి సహాయపడుతూ, చివరి వరకూ జీవనయానం సాగించి, కాలగర్భంలో కలిసిపోగలగాలి.

చిరునవ్వుతో సమాజంలో జీవిస్తున్న మనుష్యులను నాలుగు రకాలుగా విభజిస్తూ భర్తృహరి

1..'పరహితానికి పాటుపడేవారిని ఉత్తములనీ,

2..తమ హితాన్ని కోరుకుంటూ పరులకు తోడ్పడేవారిని మధ్యములనీ,

3..తమ ప్రయోజనాల కోసం పరులను ఉపయోగించుకునేవారిని అధములనీ,

4..ఎప్పుడూ పరులకు కీడు తలపెట్టేవారిని మాత్రం ఏమని పిలవాలో తెలియదనీ.. అన్నాడు.

తాను తరిగిపోతూ సువాసనలు వెదజల్లే చందన వృక్షంలా, తాను కరిగిపోతూ వెలుగును ప్రసాదించే కొవ్వొత్తిలా కేవలం పరహితం కోసమే జీవించగలిగిననాడు.

ఈ భువియే దివిగా మారుతుంది.

ఈ భూతలమంతా భగవాన్ బుద్ధుడు, స్వామి వివేకానందలాంటి మహాత్ములతో నిండిపోతుంది.

అయినా పరుల కోసమే జీవించడం అందరికీ సాధ్యంకాదు.

కాబట్టి మన హితాన్ని కోరుకుంటూ, పరులకు సహాయపడేలాగైనా జీవించగలగాలి.

అప్పుడు మానవలోకం దానవలోకంగా మారకుండా ఉండేందుకు తోడ్పడే వారమవుతాం.

ప్రస్తుత సమాజానికి మనమందరం చేయగల మహోన్నత ఉపకారం ఇదే!

జీవితంలో నిరాశా నిస్పృహలకు తావివ్వకుండా ఆసక్తికరమైన జీవితాన్ని గడపాలంటే 'ప్రతిరోజునీ మొదటి రోజులా భావించిననాడు ఉత్సాహంగా జీవించగలం, కష్టపడి పనిచేస్తున్నకొద్దీ జీవితాన్ని మరింతగా ఆస్వాదించగలం' అని బెర్నార్డ్ షా చెప్పిన మాటలను మననం చేసుకోవాలి.

## డి.వి.ఆర్. కార్యాలయంలో తెలుగుదేశం కూటమి విజయోత్సవాలు

### రత్నాకర్‌కి శుభాకాంక్షల వెల్లువ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా కూటమి సాధించిన అఖండ విజయంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం రత్నాకర్ ని కలిసేందుకు స్థానిక డి.వి.ఆర్. కార్యాలయానికి పట్టణంలోని లక్ష్మీదేవిపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం విచ్చేశారు. ఈ సందర్భంగా వారంతా రత్నాకర్ ని శాలువతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపేటకు చెందిన రేబాక రామారావు, కర్రి గోపి, గొర్లి రాము, దొడ్డి రాము, భర్నికాన శ్రీనివాసరావు, కొణతాల వాసు, లాయర్ శ్రీను, కొణతాల గణేష్, రేబాక ఇంద్రకుమార్, కాళ్ల రాంప్రసాద్, కాళ్ల రవి, కాండ్రేగుల శంకర్, పట్నాల వెంకటరమణ, పాలమరశెట్టి విజయకుమార్, కొణతాల వాసు, మళ్ల శివనారాయణ, కొణతాల బాల అప్పారావు, డి. గంగాధర్, జాన శివ, కొణతాల అఖిల్‌నాయుడు, పెంటకోట సతీష్, చందక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగ జగదీష్‌ను సత్కరించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీలో నేనొక సామాన్య కార్యకర్తగా ప్రవేశించి అంచెలంచెలుగా ఎదగానని పార్టీలో నా సేవలు గుర్తించి పార్టీ పెద్దలు అధిష్టానం పలు పదవులు ఇచ్చి గౌరవించిందని పార్టీ రాష్ట్రకార్యనిరహక కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక పార్లమెంటు పార్టీ కార్యాలయంలో కూటమి విజయంలో కీలక పాత్ర పోషించిన నాగ జగదీష్ ను పార్టీ శ్రేణులుఘనంగా సత్కరించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాటి శాసనసభ్యులు దాడి వీరభద్రరావు ఆధ్వర్యంలో శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ గా, మున్సిపల్ కౌన్సిలర్ గా, కౌన్సిల్ ప్రతిపక్ష నేతగా, వుడా డైరెక్టర్ గా, పట్టణ శాఖ అధ్యక్షులుగా పదవులు చేపట్టానన్నారు.

తరువాత, నియోజకవర్గంలో పార్టీలో సంక్షోభం రావడంతో కోర్ కమిటీ బాధ్యతలు నిర్వహించి స్థానిక సంస్థల సర్పంచులు ఎంపీటీసీ, జడ్పీటిసి విజయాన్ని సాధించామని, దీన్ని గుర్తించిన రాష్ట్ర అధిష్టానం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షులుగా శాసనమండలి సభ్యునిగా తెలుగుదేశం అధినేత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు నన్ను గుర్తించి శాసనమండలి సభ్యులుగా నియమించారని, నాకు ఆర్థిక బలం లేదని, అంగబలం లేదని, నాకున్నది కార్యకర్తలు నాయకులు సహకారం మాత్రమే ఉందని, పార్టీని నమ్ముకుని వారి ఆదేశాలకు అనుగుణంగా నేను పని చేస్తున్నానని, ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంటానని, సత్కారాలు వద్దని చెప్పినా కార్యకర్తలు నాయకులు ప్రోత్సాహంతో తప్పలేదని వారి సహకారాన్ని మరిచి పోలేనని నేను ఉన్నంతకాలం తెలుగు దేశం పార్టీకి కార్యకర్తలకు నాయకులకు విధేయుడుగా ఉంటానని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు కుప్పిలి జగన్ మల్ల శివన్నారాయణ మల్ల గణేష్ బొడ్డేడ మురళి జంపా మల్లికార్జునరావు విల్లూరి రమణబాబు పిల్లా తారకేశ్వరరావు కర్రి గోపి కాండ్రేగుల ముకుంద కొణతాల వాసు పెంటకోట శ్రీను గుడాల సత్యనారాయణ పూడి త్రినాథ్ దొడ్డి జగదీష్ కర్రి మల్లేశ్వరరావు కోట్ని ఉమా కాయల ప్రసన్నలక్ష్మి వేదుల సూర్యప్రభ, బీశెట్టి హేమ కూరాకుల భారతి పొలిమేర నాయుడు దూలం ప్రసాద్ కోట్ని రాంబాబు మారిశెట్టి శంకర్రావు సాలాపు నాయుడు చదరం శివ అప్పారావు దాడి అప్పారావు దొడ్డి జగదీష్ తదితరులు నాగ జగదీష్ ను సత్కరించారు.

# స్వర్గీయ ఎమ్.వి.వి.ఎస్. మూర్తికి శ్రీభరత్ నివాళి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ సోమవారం విశాఖకు చేరుకున్న వెంటనే గీతం విద్యాసంస్థ సమీపంలోని తన తాతగారైన స్వర్గీయ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన స్మృతివనం చేరుకుని నివాళులర్పించారు. స్వర్గీయ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి గీతం విద్యాసంస్థల ఏర్పాటుతో పాటు విశాఖ పార్లమెంట్ సభ్యుడిగా సేవలందించారు. ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 5లక్షలకు పైగా భారీ మెజారిటీతో శ్రీభరత్ విశాఖ పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొంది రికార్డు సృష్టించారు. కొద్దిరోజులలో ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలకు హాజరు కానున్న శ్రీభరత్ తాత సమాధి వద్ద నివాళులర్పించిన అనంతరం ఎమ్.వి.పి. కాలనీలోని కార్యాలయంలో పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులను, అభిమానులను కలసి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలిపేలా పనిచేస్తానని తెలిపారు.

# ప్రజా తీర్పును గౌరవిస్తూ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి ముందుకు సాగుదాం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గెలుపు ఓటములు సమానంగా తీసుకుందా, జగనన్న వైసిపి కార్యకర్తగా మీ వెంటే నేనుంటా మీరెవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు - పురపాలక సంఘం వైసిపి శ్రేణులకు ధైర్యాన్ని చెప్పిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు మీ అందరికీ అండగా నేనున్నా కేడర్ ఎవరూ ఓటమిపై కలత చెందాల్సిన పనిలేదు - ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారి గొంతుకై నిలుద్దాం - మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు స్థానిక సంస్థల్లో మనకు ఉన్న బలాన్ని మనం నిలుపుకుని ఐక్యంగా ముందుకు సాగి ప్రజల తరుపున నిలుద్దాం భవిష్యత్ మనదే - మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు గత పాతికేళ్లగా తాను ప్రజాక్షేత్రంలోనే ఉన్నా, ఇకపై కూడా ఉంటా, మీ అందరికీ తోడునీడగా నిలుస్తా పార్టీ శ్రేణులకు భరోసాను ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ ఎన్నికల ఫలితాలలో పార్వతీపురం నియోజకవర్గంలో వైసిపి ప్రతికూల ఫలితాన్ని చవిచూసిన అనంతరం ఓటమిపై సమీక్షిస్తూ నేడు స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారథ్యంలో వారి క్యాంప్ కార్యాలయంలో పార్వతీపురం పురపాలక సంఘం వైసీపీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు అందరితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనాకాలంలో తనతో పాటు పనిచేసి తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని, అలానే వైసిపి పార్టీకి అండగా నిలిచిన కేడర్ అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని, మనల్ని నమ్ముకుని ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజానీకానికి కూడా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని ఆయన తెలిపారు.ఈ ఐదేళ్ల పరిపాలనా కాలంలో మన శక్తికి మించి మన నియోజకవర్గ ప్రజలందరికీ విశేష సేవలు అందించినప్పటికీ రాష్ట్ర స్థాయిలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మన నియోజకవర్గంలో కూడా ప్రతికూల ఫలితాలను చవిచూడాల్సిన పరిస్థితి వచ్చిందని అయితే మనమందరం కూడా ప్రజా తీర్పుకు గౌరవం ఇస్తూ, మన వైపున నిలిచిన సుమారు 60 వేల మంది ఓటర్లతో పాటు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత కూడా ఉన్నదని తెలిపారు, కొద్ది నెలల కాలం పాటు కొత్త ప్రభుత్వానికి సమయం ఇచ్చిన అనంతరం ప్రజలకు ఎదురు కాబోయే సమస్యలపై ప్రజా గొంతుకుగా నిలిచి, ప్రజల తరుపున నిలిచి పార్టీకి మళ్లీ పూర్వ స్థితికి తీసుకు వచ్చేందుకుగాను ప్రతి ఒక్కరం కూడా ధైర్యంగా నిలిచి, సమిష్టిగా ఉండి ముందుకు సాగాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగినది.

ఇక్కడ ఎవరూ కూడా ఎటువంటి భయమూ లేకుండా, రెండవ ఆలోచన చేయకుండా మీరందరూ కూడా ఇదివరకు ఎలా అయితే మన వార్డు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మీ వార్డులలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలు అయితేనేమి, సమస్యల పరిష్కారం అయితేనేమి మన శక్తి మేరకు మనం శ్రమించి ముందుకు సాగడం జరుగుతుందని అందుకుగానూ తాను ఏప్పుడు కూడా మీ వెంటే ఉంటానని, తాను నియోజకవర్గాన్ని విడిచి ఇంకేక్కడికి వెళ్లే పరిస్థితి లేదని వారికి ఢంకాపదంగా తెలియజేస్తూ కొద్ది నెలల పాటు మనం వేచి చూసిన అనంతరం ప్రజల పక్షాన మనం నిలిచి, మనతో కలిసి వచ్చిన వారితో ముందుకు సాగి మళ్లీ మన పార్టీకి పూర్వస్థితికి తీసుకు వచ్చేందుకు మనం అందరం కృషి చేయాలని ఆయన తెలిపారు.

మన పార్టీ గెలిచినా ఓడిన తాను ఎప్పుడూ కూడా పార్టీకి కార్యకర్తలాగే పని చేస్తానని, నా ఇంజనీరింగ్ చదువు పూర్తి అయిన రెండు సంవత్సరాలు మాత్రమే ఉద్యోగం చేసి అనంతరం అప్పటినుంచి ఇప్పటివరకు కూడా గత 25 ఏళ్లుగా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ఎన్నో ఎత్తుపల్లాలను చవి చూసినప్పటికీ కూడా ఏనాడు ప్రజాక్షత్రాన్ని విడిచిపెట్టలేదని, ఒకానొక సమయంలో తాను తీవ్రంగా నష్టపోయినప్పటికీ కూడా ప్రజాక్షేత్రంలోని ఉంటూ నాడు వైసీపీలో చేరిన అనంతరం కూడా ఆనాటి నుంచి నేటి వరకు కూడా విశ్రాంతి అన్నది లేకుండా ప్రజల పక్షాన నిలిచి శ్రమస్తూనే ఉన్నానని ఇకపైన కూడా పార్టీ కోసం తానోక సాధారణ కార్యకర్త వలె పనిచేస్తూ మీ అందరికీ అండదండగా నిలుస్తూ మన మందరం కూడా ప్రజల పక్షాన నిలిచి మళ్లీ మన పార్వతీపురం నియోజకవర్గంలో వైసీపీకి పూర్వస్థితికి తీసుకు వచ్చేంతవరకు మేతొటే నిలిచి, మీ వెంటే ఉంటానని కేడర్ కు పూర్తిస్థాయి భరోసాను ఇస్తూ భవిష్యత్ కార్యాచరణపై కేడర్ కు మాజీ ఎమ్మెల్యే జోగారావు గారు స్పష్టతను ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరేశ్వరి, వైస్ ఎంపీపీలు కొండపల్లి రుక్మిణి, ఇండుపూరు గున్నేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవ్ రావు, సీనియర్ నాయకులు, వార్డుల కౌన్సిలర్ సభ్యులు, వార్డుల ఇంచార్జీలు, కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా అనకాపల్లిలో కూటమి సంబరాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా నాలుగు రోడ్ల జంక్షన్లో బిజెపి జనసేన టిడిపి కార్యకర్తలు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జంక్షన్ లో భారీ స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రజలు వీక్షించేటట్టుగా ప్రమాణస్వీకారం లైవ్ లో చూపించడం జరిగింది అనంతరం స్వీట్స్ పంచి భారీ స్థాయిలో బాణాసంచని కాల్చడం జరిగినది ఈ వేడుకలలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వరావు తెలుగు మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవిందా సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పండు మాస్టారు జిల్లా ఉపాధ్యక్షులు వీ రమేష్ అనకాపల్లి మండల అధ్యక్షుడు నర్సింగ్ యాదవ్ మారిశెట్టి భాస్కరరావు అధ్యక్షుడు కే తాతారావు కసింకోట అధ్యక్షుడు కే సత్యనారాయణ టిడిపి నుంచి మల్లా సురేంద్ర జనసేన నుంచి అనకాపల్లి మండలం పార్టీ అధ్యక్షుడు గంజి సత్యారావు జనసేన బిజెపి తెలుగుదేశం కార్యకర్తలు వేడుకలను జరుపుకున్నారు.

## 84 వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించిన కార్పొరేటర్ చిన్న తల్లి నీల బాబు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 84 వ వార్డులో విలీన గ్రామాలు సాలాపు వాని పాలెం లో 28 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు కాలువలు కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి నీలాబాబు తెలిపారు. ఈరోజు ఉదయం అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న సాలాపువానిపాలెం గ్రామం సందర్శించి సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను చిన్న తల్లి పరిశీలించారు, ఇంజనీరింగ్ అధికారులను పనులు ఎప్పటిలాగా పూర్తి చేస్తారో వివరాలు అడిగి తెలుసుకున్నారు, పనులు పూర్తి చేసి ప్రజలు వినియోగంలోకి తొందరగా తీసుకురావాలని అధికారులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో 84 వ వార్డు ఇన్చార్జ్ మాదంశెట్టి నీలాబాబు సాలాపు మోహన్ మాదంశెట్టి గణేష్ సాలాపు శ్రీను సాలాపు రమణ బి.చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం ప్రజా ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): సోమవారం కలెక్టరు క్యార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల తహసీల్దార్, ఎంపీడిఓలు , ఏఈలు, మెడికల్ ఆఫీసర్స్ లతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో సీజనల్ వ్యాధులు మరియు మలేరియా స్ప్రేయింగ్ గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్య పై ప్రత్యేక డ్రైవ్, ఉపాధి హామీ - లేబర్ టర్న్ అవుట్, సగటు వేతనం, తాగునీటి సమస్యలు, జల్ జీవన్ మిషన్ లో కొనసాగుతున్న పనులు, మ్యుటేషన్స్ లపై తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్య డ్రైవ్ ను నిర్వహించాలని అన్నారు. కాలువల్లో పూడిక తీత, దోమల లార్వా నివారణ పిచికారీ (ఏఎల్ఓ) కార్యకలాపాలు, తుప్పల తొలగింపుతో సహా బావులు, కొలాయిలు, బోరుల వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా వివిధ పనులు చేపట్టారు. కీటకాల నాశనానికి బ్లీచింగ్ చల్లారు. మలేరియా దోమల వ్యాప్తి నివారణకు స్ప్రేయింగ్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలనీ పేర్కొన్నారు. జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా మలేరియా అధికారి సమన్వయంతో పనిచేస్తూ సంబంధిత సిబ్బంది క్షేత్ర స్థాయిలో పలు కార్యక్రమాలు చేయాలని అన్నారు. జిల్లాలో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రభలకుండా ఉండుటకు దోమల నివారణ అవశ్యమని, అందుకు ఎక్కడా నీరు నిలువ ఉండకుండా ప్రతి ఇంటిలో చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. మ్యుటేషన్స్, ఇంటిగ్రటెడ్ సర్టిఫికెట్స్ లలో జాప్యంలో వేగవంతం చేయాలన్నారు. వర్షాలు రాకముందే ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ లో కొనసాగుతున్న పనులు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అదికారి డా. కె.విజయపార్వతి, డి ఆర్ డి ఏ పి డి ఆర్. సత్యం నాయుడు,జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు, పీడీ డ్వామా కె.రామచంద్రరావు , ఈఈ ఆర్ డబ్ల్యూ ఎస్ ఓ. ప్రభాకర రావు పాల్గొన్నారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర్ నీరు తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ...



మీరు ఆరోగ్య స్పృహ ఉన్న వారా? మెరుగైన ఆరోగ్యం కోసం మీరు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకుంటున్నారా? మీరు ప్రధానంగా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నారా? కాబట్టి సాధారణ మార్గంలో బరువు తగ్గడానికి మరియు అప్రయత్నంగా మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి అంజీర్ నానబెట్టిన నీటిని త్రాగండి.

అవును, అంజీర్ నానబెట్టిన నీరు శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. మరియు ఉదయం ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగండి. అత్తి పండ్లు గోళాకారంలో ఉంటాయి మరియు చిన్న, క్రంచీ గింజలను కలిగి ఉంటాయి.

రూపానికి భిన్నంగా కనిపించే చిన్న అత్తి పండ్లలో మనం ఊహించని పోషకాలు చాలా ఉన్నాయి. అత్తి పండ్లను పచ్చిగా లేదా ఎండబెట్టి తినవచ్చు. కానీ ఉత్తమమైన అత్తి పండ్లను కొన్ని నెలలలో మాత్రమే దొరుకుతుంది. ఎండిన అత్తి పండ్లను ఏడాది పొడవునా అందుబాటులో ఉంచుతారు.

అలాంటి అంజీర పండ్లను యథాతథంగా తినకుండా, 2 అత్తి పండ్లను తీసుకుని నిద్రపోయే ముందు ఒక గ్లాసు నీటిలో వేసి రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజు ఉదయం ఆ నీటితో అంజీర పండ్లను తింటే రెట్టింపు లాభాలు పొందవచ్చు. అంజీర నీరు తాగడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు చూద్దాం.

**1. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది**

అత్తి పండ్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, అంజీర్ పండ్లతో కూడిన నీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు మెయింటెయిన్ అవుతాయి. అత్తి పండ్లలోని క్లోరోజెనిక్ యాసిడ్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని వివిధ అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులు అంజీర్ నీటిని తాగినప్పుడు, రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

**2. మలబద్ధకాన్ని నివారిస్తుంది**

తీవ్రమైన మలబద్ధకంతో బాధపడేవారు దాని నుండి తక్షణ ఉపశమనం పొందాలంటే ఉదయం ఖాళీ కడుపుతో అంజీర్ నీటిని త్రాగాలి. ఎందుకంటే అత్తి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి ఈ పండును నానబెట్టిన నీళ్లతో కలిపి సేవిస్తే మలబద్ధకం నుండి తక్షణ ఉపశమనం పొందుతారు మరియు మలబద్ధకం సమస్య ఉండదు.

**3. బరువు తగ్గడంలో సహాయపడుతుంది**

అత్తి పండ్లను బరువు తగ్గించడంలో సహాయపడుతుందని అధ్యయనాలు కనుగొన్నాయి. బరువు తగ్గడానికి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోండి. అత్తి పండ్లలో ఈ పీచు పుష్కలంగా ఉంటుంది. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర్ పండ్లలో నానబెట్టిన నీటిని తాగితే, త్వరలోనే శరీర బరువులో మంచి మార్పు కనిపిస్తుంది.

**4. రక్తపోటును తగ్గిస్తుంది**

అత్తి పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి మరియు రక్తపోటును తగ్గిస్తాయి. కాబట్టి అధిక రక్తపోటుతో బాధపడేవారు ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర్ నీటిని తాగితే రక్తపోటు అదుపులో ఉంటుంది.

**5. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది**

అత్తి పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. రక్తపోటు అదుపులో ఉంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి అంజీర్ పండ్లలో నానబెట్టిన నీటిని తాగడం వల్ల గుండె జబ్బులు తగ్గుతాయి.

**6. పునరుత్పత్తి మార్గం యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది**

అంజీర్ పండ్లలో శరీర పనితీరుకు అవసరమైన ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. పునరుత్పత్తి మార్గం యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే జింక్, మాంగనీస్, మెగ్నీషియం మరియు ఐరన్ వంటి పోషకాలు కూడా ఇందులో ఎక్కువగా ఉంటాయి. కాబట్టి స్త్రీలు పునరుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన సమస్యలను నివారించడానికి మరియు రుతుక్రమ సమస్యలను నివారించడానికి అంజీర్ నీటిని తాగడం చాలా మంచిది.

**7. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది**

మీరు ప్రతిరోజూ ఉదయం అంజీర్ నీటిని తాగితే, అది మలం ద్వారా శరీరంలోని హానికరమైన టాక్సిన్స్‌ను సమర్థవంతంగా బయటకు పంపుతుంది. శరీరం టాక్సిన్స్ లేకుండా ఉంటే, చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు చర్మం అందంగా మరియు సమస్యలు లేకుండా ఉంటుంది.

# రవ్వ మరియు సేమియా త్వరగా పురుగు పట్టకుండా ఎక్కువ రోజులు నిల్వ చేయండిలా



రవ్వ మరియు సేమియా మన నిత్యవసర వస్తువుల్లో ఒకటి. ఇది భారతీయ వంటశాలలలో ఒక ప్రసిద్ధ పదార్థం. హల్వా, ఉప్మా, చిల్లా మరియు ఇడ్లీ మొదలైన అనేక రకాల వంటకాలను తయారు చేయడానికి దీన్ని పయోగిస్తారు. ఇది దురుమ్ గోధుమ నుండి తయారు చేయబడిన మరియు మిల్లింగ్ చేసిన ముతక పిండి. దేశవ్యాప్తంగా వంటలలో ఒక విలక్షణమైన ఆకృతి, రుచి కలిగి ఉంటుంది.

ఈ పదార్థం ఏదైనా వంటకంలో ఉపయోగించే ముందు ఎక్కువగా వేయిస్తుంటారు. దక్షిణ భారతదేశంలో 'రవ్వ' అని పిలువబడే రవ్వ, సేమియాలను వేయించి మరియు నిల్వ చేయడానికి ఉత్తమమైన మార్గాన్ని ఇక్కడ తెలియజేస్తున్నాము. కానీ, నిల్వ చేయడానికి ముందు తప్పనిసరిగా ఎందుకు వేయించాలో మొదట ఇక్కడ తెలుసుకోండి.

**రవ్వ లేదా సేమియాను ఎందుకు వేగించాలి?** సీజన్ ఏదైనా అయినా, రవ్వ లేదా సెమోలినా అనేది ఒక కంటైనర్‌లో ఉంచబడినా లేదా తప్పుడు మార్గంలో నిల్వ చేసినా ఆహార నాణ్యతకు ఆటంకం కలిగించే కొన్ని రకాల పురుగులు ఏర్పడవచ్చు. ఈ పరిస్థితిలో, రవ్వను వేగించడం, దానిని నిల్వ చేయడం చాలా అవసరం. ఈ విధంగా, నిల్వ చేసిన రవ్వలో పురుగులు లేదా ఇతర కీటకాలు ఏర్పడే అవకాశం చాలా తక్కువ.

**వేయించిన రవ్వను ఎక్కడ నిల్వ చేయాలి?** వేగించిన రవ్వను చల్లని మరియు పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి, రిఫ్రిజిరేటర్ కంటే మెరుగైన ప్రదేశం ఏమిటి! మీరు రవ్వను రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది చాలా కాలం పాటు తాజాగా ఉంటుంది. పురుగు పడదు. అలాగే వేయించిన రవ్వలో కొన్ని దాల్చిన చెక్క ముక్కలు వేస్తే రవ్వలో పురుగు పడదు.

**రవ్వను వేగించడానికి సరైన మార్గం:** రవ్వ వేయించడానికి, ఒక పాన్‌లో 2-3 చెంచాల నెయ్యి వేసి, కరిగిన తర్వాత రవ్వ వేసి, తక్కువ మంటపై ఎక్కువ సేపు కలియబెడుతూ రవ్వను వేగించాలి. ఇలా చేయడం వల్ల రవ్వ పానుకు అంటుకోదు మరియు మాడిపోదు. రవ్వ వేగే వరకూ మీరు అక్కడే ఉండాలి. అటూ ఇటూ వెళ్ళారనుకోండి. రవ్వ మాడిపోతుంది. అందుకే రవ్వను తక్కువ మంటపై వేగించాలి, గరిటతో కలుపుతూ ఉండండి. వేయించిన తర్వాత, దానిని చల్లార్చి గాజు పాత్రలో నిల్వ చేయండి.

**తాజా ఆకులను కంటైనర్‌లో ఉంచండి:** వేయించిన రవ్వ పాత్రలో బిర్యాని ఆకులు, తులసి ఆకులు మరియు వేప ఆకులు వేసి నిల్వ ఉంచినట్లయితే, రవ్వ ఒక నెల పాటు తాజాగా ఉంటుంది.

**వేగించిన రవ్వ తయారీకి వంటకాలు:** ఇది వివిధ రకాల వంటకాలను తయారు చేయడానికి ఉపయోగించే బహుముఖ పదార్థం. అయితే, ఇక్కడ వేయించిన రవ్వతో తయారు చేయగల కొన్ని సులభమైన ఇంకా రుచికరమైన వంటకాలు ఉన్నాయి.

**ఉప్మా:** పచ్చి బఠానీలు, కాలీఫ్లవర్, గ్రీన్ బీన్స్, క్యారెట్లు, బంగాళదుంపలు మరియు మసాలా దినుసుల మిశ్రమం వంటి వివిధ రకాల కూరగాయలతో వేగించిన రవ్వను వండడం ద్వారా ఇది ఒక క్లాసిక్ సౌత్ ఇండియన్ డిష్ ఉప్మా రెడీ అవుతుంది. తరచుగా ఈ వంటకం జీడిపప్పుతో అలంకరించబడుతుంది, ఇది ఉప్మా యొక్క రుచిని పెంచుతుంది. ఇది హృదయపూర్వక మరియు రుచికరమైన వంటకం, దీనిని అల్పాహారంలో ఎక్కువగా తీసుకుంటారు


**ఓట్మీల్:** మనం గోధుమపిండిని ఎలా తయారుచేస్తామో అదే విధంగా ఈ వంటకాన్ని కూడా తయారుచేయవచ్చు. ఇది రవ్వకు కొద్దిగా పాలు లేదా నీటిని కలిపి వండడం ద్వారా ఓ రుచికరమైన మరియు పోషకమైన వంటకం. దీన్ని రుచికి అనుగుణంగా బెల్లం / చక్కెర లేదా తేనెతో జోడించవచ్చు. అదనపు రుచి కోసం కొన్ని పండ్లు మరియు గింజలతో ఆస్వాదించవచ్చు.

**రవ్వ హల్వా:** ఇది పండుగలు మరియు ప్రత్యేక సందర్భాలలో తయారు చేయబడిన ప్రసిద్ధ భారతీయ స్వీట్. ఈ హల్వా నవరాత్రి భోగ్‌లో భాగంగా ఉంటుంది మరియు నెయ్యి, పంచదార మరియు పాలతో వేయించిన రవ్వను వండుతారు. ఇది చాలా చిక్కగా లేదా చాలా పల్చగా లేని కావలసిన స్థిరత్వాన్ని పొందిన తర్వాత, హల్వా అనేక డ్రై ఫ్రూట్స్ మరియు ఎండుద్రాక్షలతో పాటు ఏలకులు మరియు కుంకుమపువ్వు వంటి సుగంధ ద్రవ్యాలతో కలుపుతారు.

**ఇడ్లీ:** దక్షిణ భారతదేశంలో, ఇడ్లీ సాంబార్ అనేది ఒక ప్రసిద్ధ వంటకం, ఇది రోజులో ఎప్పుడైనా ఆనందించవచ్చు. ఈ ఇడ్లీని తయారు చేయడానికి వారు పులియబెట్టిన బియ్యం పిండిని ఉపయోగిస్తారు. కానీ, రవ్వ ఇడ్లీలకు ప్రత్యేకమైన రుచిని జోడిస్తుంది కాబట్టి ఇది ఇడ్లీలను తయారు చేయడానికి కూడా ఒక ప్రసిద్ధ ఎంపిక. మీరు చేయాల్సిందల్లా వేయించిన రవ్వలో కొంచెం పెరుగు మరియు రుచికి ఉప్పు వేసి కొంచెం నీరు కలపండి మరియు కాసేపు పులియనివ్వండి. పులియబెట్టినప్పుడు, ఇంట్లో రుచికరమైన మరియు మెత్తటి ఇడ్లీలను తయారు చేయండి.

**చీలా :** చీలా అల్పాహారం తినడానికి ఒక రుచికరమైన మార్గం మరియు వేగించిన రవ్వతో సులభంగా తయారు చేయవచ్చు. మీరు చేయాల్సిందల్లా ఇంట్లో తయారుచేసిన పెరుగు, మీకు ఇష్టమైన కూరగాయలు మరియు ఎర్ర కారం, పసుపు మరియు ఉప్పు వంటి కొన్ని మసాలా దినుసులతో కలపండి. పిండిని తయారు చేసి, సరిగ్గా ఊత్తపం వలె ఉడికించాలి. గ్రీన్ చట్నీ లేదా పెరుగు డిప్‌తో ఆనందించండి.

# ముఖం తెల్లగా మారడానికి కొబ్బరి నూనె



అందంగా కనిపించాలని కోరుకోని వారుండరు. వయసులో ఉన్నవారైనా, వయసు పైబడిన వారైనా అందంగా ఉండాలని అనుకుంటారు. రకరకాల ప్రయత్నాలు కూడా చేస్తూంటారు. కొంత మంది మార్కెట్లో లభ్యమయ్యే అన్ని రకాల ప్రాడెక్ట్‌ని ఉపయోగిస్తూంటా ఉంటారు. ఇంకొంత మంది బ్యూటీ పార్లర్ లకు క్యూ కడుతూ ఉంటారు. అయితే ఇంట్లోనే కొన్ని రకాల టిప్స్ ను పాటించడం వల్ల మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇప్పుడు చెప్పబోయే టిప్ ను యూజ్ చేయడం వల్ల ముఖంపై ఉండే నలుపు, మృత కణాలు, ట్యాన్ ను ఈజీగా తొలగించుకోవచ్చు. ఇది చేసుకోవడం కూడా చాలా సులభం. ఈ చిట్కా తయారు చేసుకోవడానికి కావాల్సిన పదార్థాలు ఏంటో.. ఎలా చేసుకోవాలో ఇప్పుడు చూద్దాం.

**ఉపయోగించు విధానం:** కేవలం ఈ మూడు పదార్థాలతోనే మనం ఫేస్ పై డెడ్ స్కిన్ సెల్స్ ను, ట్యాన్‌ని ఈజీగా తొలగించుకోవచ్చు. ముందుగా ఒక చిన్న గిన్నె తీసుకుని అందులోకి కొద్దిగా ఫేస్ వాష్ వేసుకోవాలి. ఆ తర్వాత ఒక స్పూన్ కోకోనెట్ ఆయిల్, రెండు స్పూన్ల పంచదార వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఫేస్ కి బాగా పట్టించి.. సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. గట్టిగా రబ్ చేస్తే పంచదార వల్ల ముఖంపై దద్దర్లు, గీతలు వస్తాయి. కాబట్టి మెత్తగా మర్దనా చేసుకోవాలి. ఈ ప్యాక్ బాగా ఆరిన తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే ముఖంపై ఉండే మలినాలు, ట్యాన్, డెడ్ స్కిన్ సెల్స్ పోతాయి.

**ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు:** ఈ ఫేస్ ప్యాక్ ఉపయోగించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. ఎండ వల్ల చర్మంపై ఉన్న ట్యాన్ కూడా పోతుంది. అయితే వెంటనే రిజల్ట్ కనిపించకపోయినా ట్రై చేస్తూ ఉంటే తప్పకుండా ఫలితం ఉంటుంది.

**నలుపు పోతుంది:** కొబ్బరి నూనె, పంచదార ఫేస్ ప్యాక్ ముఖానికి స్క్రబర్ లా పని చేస్తుంది. ట్యాన్ ని పోగొడుతుంది. కాబట్టి ముఖంపై ఉండే నలుపు పోయి.. తెల్లగా అవుతుంది. అలాగే కొబ్బరి నూనె వల్ల ఫేస్ కి తేమ అందుతుంది. పొడి బారకుండా కాపాడుతుంది. ఈ ఫేస్ ప్యాక్ వల్ల నలుపు పోయి ముఖం మళ్లీ సాధారణ స్థితికి వస్తుంది. అలాగే అందంగా మారుతుంది.

# నువ్వులతో ఆరోగ్యానికి నవ్వులు



ప్రస్తుతం ఇప్పుడు అందరూ ఊబకాయంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో బరువు తగ్గేందుకు రక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కొంత మంది వైద్యులను సంప్రదించి.. మెడికేషన్ తీసుకుంటున్నారు. కానీ వీటితో దీర్ఘకాలికంగా అనేక సమస్యలను ఎదుర్కోనాల్సి వస్తుంది. అదే నేచురల్ టిప్స్ ను పాటిస్తే కనుక ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఈజీగా బరువు తగ్గొచ్చు. కానీ కాస్త సమయం పడుతుంది. బరువు పెరగడం సింపుల్ కానీ.. తగ్గడం చాలా కష్టం. బరువు తగ్గాలనుకునే వారు జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ కి దూరంగా ఉండాలి. హెల్దీ డైట్ మెయిన్ టైన్ చేస్తూ చక్కగా ఎక్సర్ సైజ్ చేస్తే నెల రోజుల్లోనే మీకు మంచి ఫలితం కనిపిస్తుంది.

అలాగే బరువు తగ్గాలని ఒక్కసారే తిండిని తగ్గించకూడదు. కొద్ది కొద్దిగా తగ్గిస్తూ ఉండాలి. లేదంటే ప్రాణానికే ప్రమాదం. బరువు తగ్గేందుకు మనం చాలా రకాల టిప్స్‌ను తెలుసుకున్నాం. ఇప్పుడు వంటింట్లో లభ్యమయ్యే నువ్వులు కూడా బరువు తగ్గేందుకు మనకు హెల్ప్ చేస్తాయి. నువ్వుల్లో రెండు రకాలు ఉంటాయి. ఒకటి నల్లవి మరొకటి తెల్లవి. ఈ రెండింటిలో కూడా పోషకాలు, ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. క్యాల్షియం, ఐరన్, జింక్, ఫైబర్, మెగ్నీషియం, ఒమేగా 3, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ లభ్యమవుతాయి. ఇక నువ్వులతో మనకు ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో తెలుసుకుందాం.

**బరువు తగ్గుతారు:** నువ్వుల్లో ఫైబర్ శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే నువ్వుల్లో ఉండే లిగ్నాన్స్ కూడా బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి. ఇవి బాడీలో కొవ్వును కరిగిస్తుంది. నువ్వులతో చేసిన ఆహారం కొద్దిగా తిన్నా.. పొట్ట నిండిన ఫీలింగ్ కలుతుంది. దీంతో త్వరగా ఆకలి వేయదు. ఇతర ఆహారంపై కూడా ధ్యాస మళ్లదు. కాబట్టి ఈజీగా బరువు తగ్గుతారు.

**జీర్ణ శక్తి పెరుగుతుంది:** నువ్వులు తినడం వల్ల జీర్ణ సమస్యలు ఉండవు. నువ్వుల్లో ఉండే ఫైబర్ తిన్న ఆహారాన్ని త్వరగా జీర్ణం చేస్తాయి. కాబ్బటి ఆహారం నిల్వ ఉండదు. కొవ్వు పేరుకుపోదు.. కాబట్టి ఉదర సమస్యలు ఉండవు. మలబద్ధకం సమస్య కూడా తగ్గతుంది. ప్రేగులు కూడా శుభ్ర పడతాయి.

**మతి మరుపు ఉండదు:** నువ్వుల్లో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నువ్వులు తింటే మతి మరుపు సమస్య తగ్గుతుంది. నాడీ వ్యవస్థ పని తీరు చక్కగా ఉంటుంది.

**రోగ నిరోధక శక్తి పెరుగుతుంది:** నువ్వుల్లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి కాబట్టి బాడీలో ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీని వల్ల ఇతర వ్యాధులతో పోరాడే శక్తి శరీరానికి లభిస్తుంది.

**గుండెకు మంచిది:** నువ్వుల్లో ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి గుండె హెల్దీగా ఉండేలా చూస్తాయి. అలాగే ట్రై గ్లిజరైడ్స్ ని తగ్గిస్తాయి.

**రక్త హీనత సమస్య తగ్గించుకోవచ్చు:** నువ్వుల్లో జింక్, ఐరన్ అనేవి పుష్కలంగా ఉంటాయి. కాబట్టి నువ్వులు తింటే రక్త హీనత సమస్య దరి చేరకుండా చూసుకోవడమే కాకుండా.. రక్త హీనత సమస్యను కూడా తగ్గిస్తుంది.

**పీరియడ్స్ లో నొప్పులను తగ్గిస్తుంది:** చాలా మందికి పీరియడ్స్ లో నడుము నొప్పి, పొత్తి కడుపులో నొప్పి వంటి వస్తూ ఉంటాయి. ఇలాంటి సమయంలో నువ్వు, బెల్లం కలిపి తింటే ఆ నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు.

# కొన్ని కూరలను తరచూ తినడం వల్ల ఆరోగ్య ఇబ్బందులు



కూరగాయలు, ఆకు కూరలు తినడం వల్ల ఆరోగ్యానికి మంచిదన్న విషయం తెలిసిందే. నాన్ వెజ్ కంటే కూరగాయల్లోనే ఎక్కువగా పోషకాలు, విటమిన్స్, మినరల్స్ అధికంగా ఉంటాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు. అలాగే మంచి పోషకాలు కూడా శరీరానికి అందుతాయి. కాయ కూరలు, ఆకు కూరలు తింటే ఆరోగ్యానికి మంచిదని ఆరోగ్య నిపుణులు కూడా చెబుతూంటారు. కానీ కూర గాయల్లో కొన్ని రకాలు తీసుకుంటే మాత్రం కొన్ని సమస్యలను ఎదుర్కోనాల్సి వస్తుంది. వీటి గురించి తెలియక మనం తరచూ వండుకుంటూ ఉంటాం. ఇప్పుడు చెప్పే కూరగాయలను కాస్త పక్కకు పెడితే మాత్రం చాలా మేలు కలుగుతుంది.

**క్యాప్సికం:** క్యాప్సికం తింటే మంచిదే కానీ ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. క్యాప్సికంను ఎక్కువగా తింటే కడుపులో మంట వంటి సమస్యలను ఎదుర్కోనాల్సి వస్తుంది.

**బ్రోకలీ:** బ్రోకలీని ఎక్కువగా పిజ్జా, సలాడ్స్ వంటి వాటిల్లో ఉపయోగిస్తారు. కొంత మంది వాష్ చేసుకుని పచ్చిగా కూడా లాగించేస్తారు. ఇలా తినడం వల్ల కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. థైరాయిడ్ స్థాయిలను బ్రోకలీ పెంచుతుంది. మల బద్ధకం కూడా వస్తుంది.

**బ్రస్సెల్ స్ప్రౌట్స్:** ఇవి చూడటానికి చిన్నగా గుండ్రగా క్యాబేజీ మాదిరగా ఉంటాయి. వీటిని తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. గ్యాస్, కడుపులో ఉబ్బరం వంటి సమస్యలను ఎదుర్కోనాలి.

**సెలరీ:** సెలరీ వినియోగం కూడా ఈ మధ్య బాగా పెరిగింది. ఆరోగ్యానికి మంచిదే అయినా ఇది ఎక్కువగా తీసుకుంటే మాత్రం అనే సమస్యలను ఫేస్ చేయాల్సి ఉంటుంది. వీటిల్లో క్రిమి సంహారక మందుల వినియోగం ఎక్కువగా ఉన్నట్టు పలు పరిశోధనల్లో తేలింది.

**మొక్క జొన్న:** మొక్క జొన్న ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు. కానీ మొక్క జొన్న తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయట. అంతే కాకుండా బరువు కూడా పెరుగుతారని నిపుణులు చెబుతున్నారు.

**బంగాళా దుంపలు:** చాలా మందికి ఇష్టమైన వాటిల్లో బంగాళా దుంపలు కూడా ఒకటి. వీటిని తింటే వాతవ వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా వీటిలో పిండి పదార్థం ఎక్కువగా ఉంటాయి. ఆలూ తినడం వల్ల బరువు పెరగడంతో పాటు షుగర్ లెవల్స్ కూడా పెరుగుతాయి.

పైన చెప్పిన కూరగాయలు అప్పడప్పుడు తీసుకుంటే పర్వాలేదు కానీ.. తరచూ తీసుకుంటే మాత్రం అనారోగ్య సమస్యలను ఎదుర్కోనాల్సి ఉంటుంది.

## రాజధాని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** అమరావతి రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సిఆర్డిఏ అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన నిర్వహించారు.

ఈనెల 12 న కొత్త ప్రభుత్వం కొలువు దీరనున్న నేపథ్యంలో సిఎస్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.గత చంద్రబాబు ప్రభుత్వం అమరావతి రాజధానిని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టగా గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఐదేళ్ళుగా రాజధాని ప్రాంతంలో నిర్మాణ పనులు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. ప్రస్తుతం మరలా అపనులన్నీ శర వేగంగా పున:ప్రారంభం అయ్యేందుకు అవకాశం ఉన్నందున సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ చార్జి తీసుకున్న రెండు రోజుల్లోనే రాజధాని ప్రాంతంలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

అమరావతి రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.ఇప్పటికే గత నాలుగైదు రోజులుగా రాజధాని ప్రాంతంలో 83 జెసిబిలు, టిప్పర్లు వంటి యంత్రాలతో రాజధాని శంఖు స్థాపన ప్రాంతంలోను,సీడ్ యాక్సిస్ రహదారి,కరకట్ట రహదారి సహా ఇతర మాస్టర్ ప్లాన్ లోని ప్రధాన రహదారులు వెంబడి చిన్న చిన్న మరమ్మత్తులు నిర్వహించడం,తుప్పలు తొలగించడం,విద్యుత్ దీపాల పునరుద్ధరణ వంటి పనులను సిఆర్డిఏ అధికారులు చేపట్టారు.

ఈనెల 12 న నూతన ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే అమరావతి రాజధాని నిర్మాణాన్ని శరవేగంగా ముందుకు తీసుకువెళ్ళేందుకుఅవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్న నేపథ్యంలో సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పర్యటన నిర్వహించారు.

గతంలో 2014లో అమరావతి రాజధానికి శంఖుస్థాపన జరిగిన సమయంలో ప్రస్తుత సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ కమీషనర్ గా ఉండడంతో ఆయనకు రాజధాని నిర్మాణానికి సంబంధించిన పనులపై పూర్తి అవగాహన ఉంది.

సిఎస్ పర్యటనలో భాగంగా రాజధాని ప్రాంతంలో అసంపూర్తి నిర్మాణ పనులతో మధ్యలో ఆగిపోయిన వివిధ భవన నిర్మాణాలను పరిశీలించారు.ముందుగా

రాజధాని ప్రాంతానికి సంబంధించి గతంలో భూమి పూజ జరిగిన ఉద్దండరాయుని పాలెంలోని సిఆర్డిఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు.

తదుపరి అఖిల భారత సర్వీసు అధికారుల నివాసం సముదాయ భవనాలను, ఎంఎల్ఏల క్వార్టర్లు,ఎపి ఎన్జిఓ ఉద్యోగుల నివాస భవన సముదాయాలను సిఎస్ పరిశీలించారు.అలాగే 10 ఎంఎల్డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్,హేపీ నెస్ట్ వంటి నిర్మాణాలను సిఎస్ పరిశీలించారు.

అదే విధంగా ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న హైకోర్టు అదనపు భవన సముదాయాన్ని కూడా సిఎస్ పరిశీలించారు.

అనంతరం నూతన ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే అమరావతి రాజధాని ప్రాంతంలో పనులను శరవేగంగా ఏవిధంగా ముందుకు తీసుకువెళ్ళాలనే దానిపై సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సిఆర్డిఏ అధికారులతో చర్చించారు.

ఈ పర్యటనలో సిఎస్ తో పాటు సిఆర్డిఏ కమీషనర్ వివేక్ యాదవ్,అదనపు కమీషనర్, ఎస్ఇ తదితర ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీ కృష్ణకు అభినందనల వెల్లువ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ నియోజకవర్గం లో భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే, జనసేన జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ కు అభినందనలు వెల్లువెత్తాయి.

శివాజీ పాలెం లోని పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున పార్టీ వర్గాలు వివిధ సంఘాల నేతలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి దుశ్శాలువతో సత్కరించారు.

ఆర్టీసీ మజ్దూర్ యూనియన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు, కనకమహాలక్ష్మి దేవస్థానం ఈవో, సత్యనారాయణ స్వామి దేవస్థానం ఈవో, గ్రామ సంఘాల పెద్దలు, వార్డ్ కమిటీల నాయకులు, మొదలైన వారు వంశీకృష్ణ ను అభినందించిన వారిలో ఉన్నారు. జనసేన, తెలుగు దేశం, బిజెపి పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, వివిధ సంఘాల నేతలు , ఉంగుటూరు ఎమ్మెల్యే వంశీ ని ఘనంగా సత్కరించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఫోటోలు దిగేందుకు ఉత్సాహంగా చూపించారు.

## ఎమ్మెల్యే పంచకర్ల ముందు పలు సమస్యలు!



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పెందుర్తి నియోజకవర్గం నుండి కూటమి అభ్యర్థి అయిన పంచకర్ల రమేష్ బాబు భారీ మెజార్టీతో గెలుపొంది చరిత్ర సృష్టించారని నియోజవర్గ ప్రజలు అంటున్నారు. అయితే పరవాడ మండలం నుంచి ఎమ్మెల్యే రమేష్ బాబుకు ఇప్పుడు పలు సమస్యలు ఎదురవుతున్నాయి వాటన్నింటినీ ఎలా పరిష్కరించబోతున్నారో తెలియాల్సి ఉంది. ముఖ్యంగా పరవాడ పెద్ద చెరువు ఫార్మా వ్యర్థ రసాయనాల కాలుష్య జలాల వలన ప్రతి సంవత్సరం ఆయకట్టుదారు రైతులు లక్షల వెచ్చించి చెరువులో చేపల పెంపకం చేపట్టి పంట చేతికి వచ్చే సమయంలో చేపలు మృత్యు వాత పట్టి లక్షలు కోల్పోతున్నారు. తాడి గ్రామస్తులు ఫార్మా విషవాయువు వలన అనారోగ్య పాలవుతూ గత 15 సంవత్సరాల నుండి తాడి గ్రామాన్ని తరలిస్తారని అక్కడ ప్రజలు ఎదురు చూస్తు న్నారు. మండలంలో నిరుద్యోగ యువత ఎన్ టి పి సి, ఫార్మాసిటీ, హిందూజా వంటి పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కోసం ఎదురు చూస్తున్నారు. అలాగే మండలంలో ప్రధాన రహదారులు అధ్వానంగా తయారై పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి గ్రామంలో ఏదో ఒక సమస్య ఉంది. 2009 నుండి 2014 వరకు ఇక్కడ రమేష్ బాబు ఎమ్మెల్యేగా నియోజకవర్గం, ముఖ్యంగా పరవాడ మండలం యొక్క స్థితిగతులు పరిష్కరించి ప్రజలు మన్ననలు పొందిన నాయకుడుగా మంచి పేరు ప్రఖ్యాత సంపాదించుకున్నారు. అదే పేరు ఈరోజు ఇంత భారీ మెజార్టీ రావడానికి కారణం అయిందని ప్రజలు అంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో కూటమి అధికారంలో ఉండడంతో ఎమ్మెల్యే ఈ సమస్యలన్నింటినీ ఎలా పరిష్కరించబోతున్నారో వేచి చూడాల్సిందే!

## భక్తిశ్రద్ధలతో నూకాంబికనుదర్శించుకున్న భక్తులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల. ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని అమ్మవారికి ముడుపులు మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవస్థానం అవరణలో, చుట్టుపక్కల తోటల్లో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు అందించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్ పర్యవేక్షించారు.

# ఆంధ్రప్రదేశ్ కొత్త ఎమ్మెల్యేల జాబితా

**శ్రీకాకుళం:**
ఆమదాలవలస - కూన రవి కుమార్ (టీడీపీ)
ఎచ్చెర్ల - ఈశ్వరరావు.ఎన్ -(బీజేపీ)
ఇచ్ఛాపురం - బెందాలం అశోక్ (టీడీపీ)
నరసన్నపేట - బగ్గు రమణమూర్తి (టీడీపీ)
పాలకొండ - జయకృష్ణ నిమ్మక (జనసేన)
పలాస - గౌతు శిరీష (టీడీపీ)
పాతపట్నం- మామిడి గోవిందరావు -(టీడీపీ)
రాజాం - కొండ్రు మురళి మోహన్ (టీడీపీ)
శ్రీకాకుళం - గొండు శంకర్ (టీడీపీ)
టెక్కలి - కింజారపు అచ్చెన్నాయుడు (టీడీపీ)

**విజయనగరం ఉమ్మడి జిల్లా:**
బొబ్బిలి - ఆర్.వీ.ఎస్.కే.కే. రంగా రావు ఏ.బేబీ నాయన (టీడీపీ)
చీపురుపల్లి - కిమిడి కళా వెంకటరావు (టీడీపీ)
గజపతినగరం - కొండపల్లి శ్రీనివాస్ (టీడీపీ)
కురుపాం - తోయక జగదీశ్వరి (టీడీపీ)
నెల్లిమర్ల - లోకం నాగ మాధవి(జనసేన పార్టీ)
పార్వతీపురం - బోనెల విజయ్ చంద్ర (టీడీపీ)
సాలూరు- గుమ్మిడి సంధ్యారాణి (టీడీపీ)
శృంగవరపుకోట - కోళ్ల లలిత కుమారి(టీడీపీ)
విజయనగరం - అదితి విజయలక్ష్మి గజపతి రాజు పూసపాటి(టీడీపీ)

**విశాఖపట్నం ఉమ్మడి జిల్లా:**
అనకాపల్లి- కొణతాల రామకృష్ణ (జనసేన)
అరకు- రేగం మత్యలింగం-(వైసీపీ)
భీమిలి- గంటా శ్రీనివాసరావు
చోడవరం - కేఎస్ఎన్ఎస్ రాజు (టీడీపీ)
గాజువాక- పల్లా శ్రీనివాసరావు (టీడీపీ)
మాడుగుల- బండారు సత్యనారాయణ మూర్తి (టీడీపీ)
నర్సీపట్నం- అయ్యన్నపాత్రుడు చింతకాయల (టీడీపీ)
పాడేరు- మత్స్యరాస విశ్వేశ్వరరాజు -(వైసీపీ)
పాయకరావుపేట - వంగలపూడి అనిత (టీడీపీ)
పెందుర్తి- పంచకర్ల రమేశ్ బాబు (జనసేన)
విశాఖపట్నం తూర్పు -రామకృష్ణ బాబు వెలగపూడి (టీడీపీ)
విశాఖపట్నం ఉత్తరం - విష్ణు కుమార్ రాజు (బీజేపీ)
విశాఖట్నం దక్షిణ- సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ (జనసేన)
విశాఖపట్నం పశ్చిమ - గణబాబు (టీడీపీ)
యలమంచిలి- సుందరపు విజయకుమార్ (జనసేన)

**తూర్పు గోదావరి జిల్లా:**
అమలాపురం - అయితాబత్తుల ఆనందరావు (టీడీపీ)
అనపర్తి - నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (బీజేపీ)
జగ్గంపేట - జ్యోతుల నెహ్రూ (టీడీపీ)
కాకినాడ సిటీ - వనమాడి వెంకటేశ్వరరావు (టీడీపీ)
కాకినాడ రూరల్ - పంతం నానాజీ (జనసేన)
కొత్తపేట - బండారు సత్యానందరావు(టీడీపీ)
మండపేట - జోగేశ్వర రావు (టీడీపీ)
ముమ్మిడివరం - దాట్ల సుబ్బరాజు (టీడీపీ)
పి.గన్నవరం - గిడ్డి సత్యనారాయణ (జనసేన)
పెద్దాపురం - చిన్న రాజప్ప నిమ్మకాయల (టీడీపీ)
పిఠాపురం - పవన్ కల్యాణ్ (జనసేన)
ప్రత్తిపాడు - వరుపుల సత్యప్రభ (టీడీపీ)
రాజమండ్రి సిటీ - ఆదిరెడ్డి శ్రీనివాస్
రాజమండ్రి రూరల్ - గోరంట్ల బుచ్చయ్య చౌదరి (టీడీపీ)
రాజానగరం - బత్తుల బలరామకృష్ణ (జనసేన)
రామచంద్రాపురం - వాసంశెట్టి సుభాష్ (టీడీపీ)
రంపచోడవరం - మిరియాల శిరీశ దేవి (టీడీపీ)
రాజోలు - దేవ వరప్రసాద్ (జనసేన)
తుని - దివ్య యనమల (టీడీపీ)

**పశ్చిమ గోదావరి జిల్లా:**
అచంట - పితాని సత్యనారాయణ (టీడీపీ)
భీమవరం - పులపర్తి ఆంజనేయులు(జనసేన)
చింతలపూడి - రోషన్ కుమార్ సొంగ (టీడీపీ)
దెందులూరు - చింతమనేని ప్రభాకర్ (టీడీపీ)
ఏలూరు - రాధాకృష్ణయ్య బడేటి (టీడీపీ)
గోపాలపురం - మద్దిపాటి వెంకటరాజు (టీడీపీ)
నిడదవోలు - కందుల దుర్గేశ్ (జనసేన)
కొవ్వూరు - ముప్పిడి వెంకటేశ్వరరావు (టీడీపీ)
నరసాపురం- బొమ్మిడి నారాయణ నాయకర్ (జనసేన)
పాలకొల్లు - నిమ్మల రామానాయుడు (టీడీపీ)
పోలవరం - చిర్రి బాలరాజు (జనసేన)
తాడేపల్లిగూడెం - బొలిశెట్టి శ్రీనివాస్ (జనసేన)
తణుకు - అరిమిల్లి రాధాకృష్ణ (టీడీపీ)
ఉండి - రఘురామ కృష్ణరాజు (టీడీపీ)
ఉంగుటూరు - ధర్మరాజు పత్సమట్ల (జనసేన)

**కృష్ణా జిల్లా:**
అవనిగడ్డ- బుద్ధప్రసాద్ మండలి (జనసేన)
గన్నవరం - యార్లగడ్డ వెంకట రావు (టీడీపీ)
గుడివాడ - వెనిగండ్ల రాము (టీడీపీ)
జగ్గయ్యపేట - రాజగోపాల్ శ్రీరామ్ (తాతయ్య) టీడీపీ
కైకలూరు - కామినేని శ్రీనివాస్ (బీజేపీ)
మచిలీపట్నం - కొల్లు రవీంద్ర (టీడీపీ)
మైలవరం - వసంత వెటంకట కృష్ణప్రసాద్ (టీడీపీ)
నందిగామ- తంగిరాల సౌమ్య-(టీడీపీ)
నూజివీడు- కొలుసు పార్థసారథి (టీడీపీ)
పామర్రు - రాజా వర్ల కుమార్ (టీడీపీ)
పెడన- కాగిత కృష్ణ ప్రసాద్-(టీడీపీ)
పెనమలూరు - బోడె ప్రసాద్ (టీడీపీ)
తిరువూరు - కొలికపూడి శ్రీనివాస రావు (టీడీపీ)
విజయవాడ సెంట్రల్ - బోండా ఉమా మహేశ్వర రావు (టీడీపీ)
విజయవాడ తూర్పు - గద్దె రామ్మోహన్ (టీడీపీ)
విజయవాడ పశ్చిమ - యలమంచిలి సత్యనారాయణ చౌదరి -(బీజేపీ)

**గుంటూరు జిల్లా:**
బాపట్ల - వేగేశ్న నరేంద్ర వర్మ రాజు-(టీడీపీ)
చిలకలూరిపేట- ప్రత్తిపాటి పుల్లారావు (టీడీపీ)
గుంటూరు తూర్పు - మొహమ్మద్ నజీర్ అహ్మద్ (టీడీపీ)
గుంటూరు పశ్చిమ- గల్లా మాధవి- (టీడీపీ)
గురజాల- యరపతినేని శ్రీనిసవాసరావు-(టీడీపీ)
మాచర్ల - జూలకంటి బ్రహ్మానంద రెడ్డి (టీడీపీ)
మంగళగిరి- నారా లోకేశ్-(టీడీపీ)
నరసరావుపేట- అరవింద బాబు చదలవాడ-(టీడీపీ)
పెదకూరపాడు- భాష్యం ప్రవీణ్-(టీడీపీ)
పొన్నూరు- ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (టీడీపీ)
ప్రత్తిపాడు (గుంటూరు) - బి.రామాంజనేయులు (టీడీపీ)
రేపల్లె- అనగాని సత్య ప్రసాద్ -(టీడీపీ)
సత్తెనపల్లి- కన్నా లక్ష్మీనారాయణ-(టీడీపీ)
తాడికొండ - తెనాలి శ్రవణ్ కుమార్ (టీడీపీ)
తెనాలి - నాదెండ్ల మనోహర్ (జనసేన)
వేమూరు- ఆనంద బాబు నక్కా-(టీడీపీ)
వినుకొండ- గొనుగుంట్ల వెంకట శివ సీతారామ ఆంజనేయులు-(టీడీపీ)

**ప్రకాశం జిల్లా:**
అద్దంకి- గొట్టిపాటి రవికుమార్ -(టీడీపీ)
చీరాల- మద్దులూరి మాలకొండయ్య -(టీడీపీ)
దర్శి - బీ.శివ ప్రసాద్ రెడ్డి (వైసీపీ)
గిద్దలూరు - ఎం. అశోక్ రెడ్డి (టీడీపీ)
కందుకూరు- ఇంటూరి నాగేశ్వరరావు -(టీడీపీ)
కనిగిరి- డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ముక్కు -(టీడీపీ)
కొండపి- డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి - (టీడీపీ)
మార్కాపురం - కందుల నారాయణ రెడ్డి (టీడీపీ)
ఒంగోలు- దామచర్ల జనార్దన రావు -(టీడీపీ)
పర్చూరు- ఏలూరి సాంబశివరావు-(టీడీపీ)
సంతనూతలపాడు - విజయ్ కుమార్
యర్రగొండపాలెం- చంద్రశేఖర్ తాటిపత్రి -(వైసీపీ)

**నెల్లూరు జిల్లా:**
ఆత్మకూరు- ఆనం రామనారాయణ రెడ్డి -(టీడీపీ)
గూడూరు - సునీల్ కుమార్ (టీడీపీ)
కావలి- దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి-(టీడీపీ)
కోవూరు- ప్రశాంతి రెడ్డి వేమిరెడ్డి-(టీడీపీ)
నెల్లూరు సిటీ- నారాయణ పొంగూరు -(టీడీపీ)
నెల్లూరు రూరల్- కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి-(టీడీపీ)
సర్వేపల్లి - సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (టీడీపీ)
సూళ్లూరుపేట- నెలవల విజయశ్రీ- (టీడీపీ)
ఉదయగిరి- కాకర్ల సురేశ్ -(టీడీపీ)
వెంకటగిరి - కురుగొండ్ల రామకృష్ణ (టీడీపీ)

**కర్నూలు జిల్లా:**
ఆదోని- డాక్టర్ పార్థసారథి వాల్మీకి-(బీజేపీ)
ఆళ్లగడ్డ - భూమా అఖిల ప్రియ(టీడీపీ)
ఆలూరు - బీ. విరూపాక్షి(వైసీపీ)
బనగానపల్లె - బీ.సీ జనార్థన్ రెడ్డి(టీడీపీ)
డోన్ - కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి (టీడీపీ)
కోడుమూరు- బొగ్గుల దస్తగిరి-(టీడీపీ)
కర్నూలు- టీజీ భరత్ -(టీడీపీ)
మంత్రాలయం- వై.బాలనాగిరెడ్డి -(వైసీపీ)
నందికొట్కూరు- జయ సూర్య-(టీడీపీ)
నంద్యాల- నాస్యం మొహమ్మద్ ఫరూఖ్ -(టీడీపీ)
పాణ్యం- గౌరు చరితారెడ్డి -(టీడీపీ)
పత్తికొండ- కేఈ శ్యామ్ కుమార్ -(టీడీపీ)
శ్రీశైలం- బుడ్డా రాజశేఖర్ రెడ్డి -(టీడీపీ)
ఎమ్మిగనూరు- బి.జయ నాగేశ్వర రెడ్డి -(టీడీపీ)

**అనంతపురం జిల్లా:**
అనంతపురం అర్బన్ - దగ్గుపాటి ప్రసాద్ (టీడీపీ)
ధర్మవరం- సత్యకుమార్ యాదవ్ -(బీజేపీ)
గుంతకల్లు- గుమ్మనూరు జయరాం -(టీడీపీ)
హిందూపురం - నందమూరి బాలకృష్ణ (టీడీపీ)
కదిరి - కందికుంట వెంకట ప్రసాద్
కళ్యాణదుర్గం - సురేంద్ర బాబు (టీడీపీ)
మడకశిర - ఎంఎస్.రాజు (టీడీపీ)
పెనుకొండ- ఎస్.సవిత -(టీడీపీ)
పుట్టపర్తి - పల్లె సింధూర రెడ్డి (టీడీపీ)
రాప్తాడు - పరిటాల సునీతమ్మ (టీడీపీ)
రాయదుర్గం - కాల్వ శ్రీనివాసులు (టీడీపీ)
శింగనమల - బండారు శ్రావణి (టీడీపీ)
తాడిపత్రి - జేసీ. అశ్మిత్ రెడ్డి (టీడీపీ)
ఉరవకొండ - పయ్యావుల కేశవ్ (టీడీపీ)

**కడప జిల్లా:**
బద్వేలు - దాసరి సుధ (వైసీపీ)
జమ్మలమడుగు - ఆదినారాయణ రెడ్డి (బీజేపీ)
కడప - రెడ్డప్ప గారి మాధవి (టీడీపీ)
కమలాపురం - పుత్తా చైతన్య రెడ్డి (టీడీపీ)
రైల్వే కోడూరు - అరవ శ్రీధర్(జనసేన పార్టీ)
మైదుకూరు - పుట్ట సుధాకర్ (టీడీపీ)
ప్రొద్దుటూరు - వరదరాజుల రెడ్డి (టీడీపీ)
పులివెందుల - వైఎస్ జగన్మోహన్ రెడ్డి (వైసీపీ)
రాయచోటి - మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి(టీడీపీ)
రాజంపేట - అకేపాటి అమర్నాథ్ రెడ్డి(వైసీపీ)

**చిత్తూరు జిల్లా:**
చంద్రగిరి - వెంకట మణి ప్రసాద్ పులివర్తి(టీడీపీ)
చిత్తూరు - గురజాల జగన్ మోహన్ (టీడీపీ)
గంగాధర నెల్లూరు - డాక్టర్. వీఎం థామస్ (టీడీపీ)
కుప్పం - నారా చంద్రబాబు నాయుడు(టీడీపీ)
మదనపల్లె - షాహజాన్ బాషా (టీడీపీ)
నగరి - గాలి భాను ప్రకాష్(టీడీపీ)
పలమనేరు - అమర్నాథ రెడ్డి (టీడీపీ)
పీలేరు - నల్లారి కిషన్ కుమార్ రెడ్డి(టీడీపీ)
పుంగనూరు - పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి -(వైసీపీ)
పూతలపట్టు - కె. మురళి మోహన్ (టీడీపీ)
సత్యవేడు - కోనేటి ఆదిమూలం (టీడీపీ)
శ్రీకాళహస్తి - బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి(టీడీపీ)
తంబళ్లపల్లె - ద్వారకానాథ రెడ్డి(వైసీపీ)
తిరుపతి - ఆరణి శ్రీనివాస్ (జనసేన)

## 52 మంది కేంద్ర మంత్రులు

అమిత్ షా - బీజేపీ
రాజ్నాథ్ సింగ్ - బీజేపీ
నితిన్ గడ్కరీ - బీజేపీ
జ్యోతిరాదిత్య సింధియా - బీజేపీ
శివరాజ్ సింగ్ చౌహాన్ - బీజేపీ
పీయూష్ గోయల్ - బీజేపీ
రక్షా ఖడ్సే - బీజేపీ
జితేంద్ర సింగ్ - బీజేపీ
రావ్ ఇంద్రజీత్ సింగ్ - బీజేపీ
మనోహర్ లాల్ ఖట్టర్ - బీజేపీ
మన్సుఖ్ మాండవియా - బీజేపీ
అశ్విని వైష్ణవ్ - బీజేపీ
శంతను ఠాకూర్ - బీజేపీ
జి కిషన్ రెడ్డి - బీజేపీ
హర్దీప్ సింగ్ పూరి - బీజేపీ
బండి సంజయ్ - బీజేపీ
శోభా కరందాజే - బీజేపీ
రవ్నీత్ సింగ్ బిట్టు - బీజేపీ
బిఎల్ వర్మ - బీజేపీ
కిరణ్ రిజిజు - బీజేపీ
అర్జున్ రామ్ మేఘవాల్ - బీజేపీ
రవ్నీత్ సింగ్ బిట్టు - బీజేపీ
సర్బానంద సోనోవాల్ - బీజేపీ
శోభా కరంద్లజే - బీజేపీ
శ్రీపాద్ నాయక్ - బీజేపీ
ప్రహ్లాద్ జోషి - బీజేపీ
నిర్మలా సీతారామన్ - బీజేపీ
నిత్యానంద రాయ్ - బీజేపీ
కృష్ణపాల్ గుర్జర్ - బీజేపీ
సిఆర్ పాటిల్ - బీజేపీ
పంకజ్ చౌదరి - బీజేపీ
సురేష్ గోపి - బీజేపీ
సావిత్రి ఠాకూర్ బీజేపీ - బీజేపీ
గిరిరాజ్ సింగ్

## వైకాపా గెలిచిన 11 అసెంబ్లీ స్థానాలు

1) పులివెందుల: వైఎస్ జగన్ మోహన్రెడ్డి
2) బద్వేలు: దాసరి సుధ
3) పుంగనూరు: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
4) మంత్రాలయం: వె.బాలనాగిరెడ్డి
5) ఆలూరు: బూసినే విరూపాక్షి
6) యర్రగొండపాలెం (ఎస్సీ): తాటిపర్తి చంద్రశేఖర్
7) అరకు(ఎస్టీ): రేగం మత్స్యలింగం
8) పాడేరు (ఎస్టీ): మత్స్యరాస విశ్వేశ్వరరాజు
9) రాజంపేట: ఆకేపాటి అమర్నాథ్రెడ్డి
10) తంబళ్లపల్లి: పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి
11) దర్శి: బూచేపల్లి శివప్రసాదొడ్డి

## వైజాగ్ ఫిల్మ్ సొసైటీ
### 12 న రామోజి సంతాప సభ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నాడు గ్రూప్‌ల అధిప తి స్ఫూర్తి దాత ఇటు పత్రి కా రంగానికి అటు సినిమా రంగానికి ఎనలేని కీర్తి ని తెచ్చిన రామోజి రావు గారికి ఘన నివాళి తెలి పేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఈ నెల 12.న బుధవారం సాయంత్ర ము ఆరు గంటలకు విశాఖ పౌర గ్రంధాలయం లో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

కార్యక్రమంలో భాగంగా రామో జి నిర్మాత గా పలు జాతీయ రాష్ట్ర అవార్డ్ లు పొంది .సింగీతం శ్రీనివాస రావు గారి దర్శకత్వం లో రూపుదిద్దుకున్న మయూరి తెలుగు సినిమాను ప్రదర్శిస్తున్నారు. ఈ ఉచిత ప్రదర్శన కు అందరూ హాజరై రామోజి కి నివాళులు అర్పించా లని వైజాగ్ ఫిల్మ్ సొసైటీ విజ్ఞప్తి చేస్తున్నాము.

## రక్తదానం వల్ల మంచి సంతృప్తి మన సొంతం!




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్త దానం చెయ్యడం వల్ల మనకు మంచి సంతృప్తి లభిస్తుందని లయన్స్ బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ పిజిడి ఎన్వియన్ దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు.

స్మార్ట్ విశాఖ కెమిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం రాంనగర్ లయన్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమన్నారు. ఆసుపత్రుల్లో నెలకొన్న రక్త కొరతను అధిగమించేం దుకు యువత ముందుకు రావాలన్నారు. ఈ రక్త దాన శిబిరంలో లయన్స్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ పివి చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ కెమిస్ట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు బగ్గం శ్రీనివాస్, సెక్రటరీ బోనగిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ రక్త దాన శిబిరంలో సొసైటీ కి చెందిన 300 మంది యువకులు రక్తదానం చేశారు.

# కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోండి : ఆర్థికంగా ఉపాధి పొందండి





**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** నిరుపేద గిరిజన మహిళలు కుట్టు మిషన్ల ద్వారా చేతి వృత్తిని నేర్చుకుని ఆర్థికంగా ఉపాధి పొందాలని రాజమండ్రి కి చెందిన స్వర్ణలత సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకు రాలు పి స్వర్ణలత అన్నారు. మండలంలోని గడపరాయి గ్రామంలో గురువారం ఆ గ్రామంలో ఉన్న నిరుపేద గిరిజన మహిళ లకు ఆమె 30 కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాటలు చెప్పే పెదవుల కన్నా.. అన్నం పెట్టే చేతులు మిన్న, మాటల్లో కాదు కృషి, పట్టుదల ఉంటే చేతల్లో చూపించాలి అనే నినాదంతో మహిళలను చేతివృత్తుల ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించుకొని ఆర్థికంగా కుటుంబానికి ఆసరాగా ఉండాలనే ఆలోచనతో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు తమ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇప్పటివరకు సుమారు 8 వేల మందికి కుట్టుమిషన్లు అందజేయడం జరిగిందన్నారు. అదే క్రమంలో మన్య ప్రాంతంలోనూ ఇటువంటి కార్యక్రమాలు చేయాలనే సంకల్పంతో గడప రాయి గ్రామంలో ఈరోజు (గురువారం) 30 మిషన్లను స్థానిక నిరుపేద మహిళలకు అందజేయడం జరిగింది అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు ఆమెను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సిహెచ్ రాజా రమేష్, కొర్ర సూరిబాబు, పాస్టర్లు కొర్ర సామ్యూల్, దొరబాబు, పాంగి రాంబాబు, సీందెరి రాంబాబు, కుట్టుమిషన్ ల లబ్ధిదారులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్టులో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతి ప్రదానం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆన్లైన్ సమ్మర్ సీజన్ టాలెంట్ టెస్ట్ 2024 లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. మండలంలోని తుమ్మపా పైన్ ఎన్ పార్స్ స్కూల్లో జరిగిన బహుమతి ప్రధాన స్థలం కార్యక్రమం జరిగింది మే 1వ తేదీ నుండి నెల రోజులు పాటు ఒకటవ తరగతి నుండి 10 తరగతి పదో తరగతి వరకు విద్యకు సంబంధించిన విష యాలపై విద్యార్థులకు గూగుల్ ఫామ్ ద్వారా ఆన్లైన్లో పరీక్షలు నిర్వహించారు.

ఈ పరీక్షలకు వివిధ పాఠశాలల నుండి 20032 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని రాష్ట్ర ఉత్తమ సైన్సు ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బీకేవీ గోవిందరావు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లు కే గోవిందరాజులు కే నరసింహారావు ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించబడ్డాయి. విజేతలకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కాంద్రేకులు శంకర్ బాబు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు వారు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగాఎన్టీఆర్ హాస్పిటల్ లో రోగులకు రొట్టెపళ్ళు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** హిందూపూర్ శాసనసభ్యులు యువరత్న నందమూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ హాస్పిటల్ రొట్టెలు పాలు పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ గౌరవాధ్యక్షులు పాలిమేర నాయుడు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ బాలకృష్ణ అధ్యక్షులు పెతకంశెట్టి శ్రీనివాసరావు దూలం ప్రసాద్ మల్ల గణేష్ ఇల్లపు నూకేశ్వరరావు విల్లూరు అప్పలనాయుడు సేనాపతి కృష్ణ నూకరాజు అప్పారావు గంప మహేష్ బుద్ధ భువనేశ్వర్రావు పెంటకోట వరప్రసాద్ సూరిశెట్టి బల్లమ్మ గంగాధర్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గీత హాస్పిటల్ లో 60 మంది వాకర్స్ కు ఉచిత బిఎండి టెస్ట్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వాకర్స్ క్లబ్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో స్థానిక గీతా హాస్పిటల్ లో ప్రముఖ కీళ్ల ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ సంపత్ ఉచితంగా బోన్ బోన్ మినరల్ డెన్సిటీ టెస్ట్( బి ఎండి) సుమారుగా 60 మందికి చేసి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. డాక్టర్ గుప్త ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ గుప్తాను సీనియర్ వాకర్ నల్లాల దేవుళ్ళు, ఎస్ నూకరాజు శాలువా కప్పి జ్ఞాపికతో సత్కరించడం జరిగింది.అనంతరం డాక్టర్ సంపత్ మాట్లాడుతూ వాకర్స్ క్లబ్ వారికి ప్రతీ సంవత్సరం ఈ టెస్టు చేస్తూ వారి ఆరోగ్యానికి సంబంధించి తగు సూచనలు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో వాకర్ అధ్యక్షులు భీశెట్టి రామకృష్ణ , కోశాధికారి రాపేటి నారాయణ రావు, ఆడారి మల్లికార్జున రావు, సిహెచ్ నరసింగరావు, ఎంటి రామారావు, టీఎస్ అప్పారావు, కాండ్రేగుల నూకరాజు, వై సత్యనారాయణ, కె టి వి సత్యనారాయణ, డాక్టర్ వీరభద్రరావు,డి సూరిబాబు, బి వి రమణ, కె ఎస్ ఆర్ బాబ్జి తదితర వాకర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పూజ కోసం ఇలా పూలు కోయకూడదు



పూజ అనగానే ముందుగా గుర్తుకువచ్చేది పూలే. భగవంతుడిని వివిధ రకాల పూలతో పూజించినప్పుడే సంతోషం కలుగుతుంది ... సంతృప్తి మిగులుతుంది. భగవంతుడు ఎంతటి విలువైన వస్త్రాలను ధరించినా ... అమూల్యమైన ఆభరణాలు ధరించినా, పూలతో చేసే అలంకారం వలన ఆయనకి వచ్చే అందం వేరు ... అవి భక్తులకు పంచే అనుభూతి వేరు.

ఇలా భగవంతుడిని అలంకరించడంలోను ... అర్చించడంలోను పూలు ప్రధానమైన పాత్రను పోషిస్తూ వుంటాయి. అంతటి విశిష్టతను సంతరించుకున్న పూలను కోయడంలో భక్తులు కూడా అనుభూతి చెందుతూ వుంటారు. భగవంతుడికి సమర్పించే పూలను కోయడంలో తప్పనిసరిగా కొన్ని నియమాలను పాటించవలసి వుంటుంది.

ఉదయాన్నే స్నానం చేసిన తరువాతనే పూలచెట్టును తాకవలసి వుంటుంది. స్నానం చేశాం కదా అని తడిబట్టలతో పూలు కోయకూడదు. తడి బట్టలతో కోసిన పూలను భగవంతుడు స్వీకరించడని శాస్త్రం చెబుతోంది. భగవంతుడి పూజ కోసం అన్నట్టుగా మనసులో చెప్పుకుని, పూల చెట్టుకి నమస్కరించి పూలను కోయాలి ... అలాగని పూలు మొత్తం కోయకూడదు.

ఒక్క పువ్వు కూడా చెట్టుకి లేకుండా కోయడం వలన పుణ్యానికి బదులుగా దోషం కలుగుతుందని గ్రహించాలి. పూలు చేతికి అందకపోతే కొమ్మను కర్రతో కొట్టకూడదు ... అలా కిందపడిన పూలను సేకరించకూడదు. ఇక చెట్టు నుంచి కోసిన పూలను నేరుగా నేలపై పెట్టకుండా భగవంతుడికి సమర్పించవలసి వుంటుంది. పూలను సమర్పించే విషయంలో ఈ విధమైన నియమాలను పాటిస్తూ పూజించడం వలన దోష రహితమైన ఫలితాలను పొందవచ్చు.

# భక్తుడి వైపు తిరిగిన గర్భాలయ దేవుడు



ఏ పుణ్యక్షేత్రానికి వెళ్లినా అక్కడ వేల సంఖ్యలో భక్తులు కనిపిస్తూ ఉంటారు. అంతమందిలో వరుసలో నుంచుని దైవదర్శనానికి నిరీక్షించవలసి వస్తుంది. తీరా గర్భాలయంలోని దైవం ముందుకు వచ్చే సరికి వెనక నుంచి నెడుతూనే ఉంటారు. దాంతో స్వామిని కళ్లారా చూసుకోలేక పోయామేననే బాధ కలుగుతుంటుంది.

నిజమైన భక్తులు స్వామిని చూడటానికి తొందరపడుతూ ముందువారిని నెట్టివేయడం వంటివి చేయరు. తాను దేవుడిని చూడటం కన్నా ... జన ప్రవాహంలో వున్న తనని దేవుడు చూస్తే చాలని అనుకుంటారు. అలాంటి భక్తులు తన దర్శనం లభించక ఇబ్బంది పడుతుంటే, తనకై తానుగా వారికి భగవంతుడు సాక్షాత్కరించిన సంఘటనలు ఎన్నో కనిపిస్తుంటాయి. అలాంటి మహిమాన్వితమైన సంఘటనలకు నెలవుగా మారిన పుణ్యక్షేత్రాలలో 'శ్రీకూర్మం' ఒకటిగా కనిపిస్తూ ఉంటుంది.

శ్రీకాకుళం జిల్లాలోగల ఈ క్షేత్రంలో విష్ణుమూర్తి 'తాబేలురూపం'లో దర్శనమిస్తూ కూర్మనాథ స్వామిగా పూజలు అందుకుంటూ ఉంటాడు. పూర్వం భిల్లజాతికి చెందిన ఓ యువకుడు స్వామివారిని గురించి తెలుసుకుని, ఆయనపై ప్రేమానురాగాలను పెంచుకుంటాడు. ఆయనని చూడాలనే ఉద్దేశంతో ఆలయానికి వస్తాడు. ఆలయ ప్రవేశానికి అతను అనర్హుడంటూ అక్కడి వారు ఆయనని అడ్డుకుంటారు. దాంతో అతను గర్భగుడి వెనకకి వెళ్లి అక్కడి గోడకు తల కొట్టుకుంటూ ఏడవడం మొదలుపెడతాడు.

అతని భక్తినీ ... తనని చూడటానికి అతను పడుతోన్న తపనని కూర్మనాథస్వామి అర్థం చేసుకుంటాడు. గర్భాలయంలో తూర్పు ముఖంగా ఉన్న స్వామివారి ప్రతిమ, భిల్లుడు వున్న పశ్చిమ ముఖానికి తిరుగుతుంది. అది చూసిన అర్చకులు ... ఇతర భక్తులు ఆశ్చర్యపోతారు. అందుకు కారణమేమిటా అనుకుంటూ ఆలయం వెనుక వైపుకి వెళ్లగా, తలకి తీవ్రమైన గాయాలతో భిల్లుడు కనిపిస్తాడు.

ఆలయ సిబ్బంది తమ తప్పు తెలుసుకుని భిల్లుడికి ఆలయ ప్రవేశం కల్పించి స్వామి దర్శనం చేయిస్తారు. అయితే తన భక్తులు ఎటువైపు వుంటే తన దృష్టి అటువైపు ఉంటుందనడానికి నిదర్శనంగా కూర్మనాథస్వామి ప్రతిమ మాత్రం అలాగే ఉండిపోయింది. ఈ కారణంగానే ఈ ఆలయానికి ముందు వైపునే కాకుండా వెనుక వైపున కూడా ధ్వజ స్తంభం కనిపిస్తుంది. మహిమాన్వితమైన ఈ క్షేత్రాన్ని ఎందరో మహనీయులు దర్శించి తరించారు.

# మత్స్యకార పాఠశాలలో భోజన శాల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తూర్పు నియోజక వర్గం పరిధి వాసవానీ పాలెంలో గల ప్రభుత్వ మత్స్యకార పాఠశాల లో రోటరీ క్లబ్ విశాఖపట్నం బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మత్స్యకార పాఠశాలకు స్కూల్ పిల్లలు భోంచేయడానికి భోజనశాల రోటరీ క్లబ్ సౌజన్యముతో లక్ష రూపాయల నిధులను కేటాయించి నిర్మించడం జరిగింది. రోటరీ క్లబ్ జిల్లా - 3020 గవర్నర్ ఆర్ .వీ.సుబ్బారావు చేతుల మీదుగా ఆదివారం ప్రారంభోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పోర్ట్ సిటీ అధ్యక్షుడు ఆర్. రామకృష్ణారావు, కార్యదర్శి ఎస్ ఎస్ ఎస్.రాజు, ఎం. జి హాస్పిటల్ డాక్టర్ మురళీకృష్ణ , ప్రెసిడెంటు ఎలెక్ట్ కే .వెంకటరమణ, సెక్రటరీ ఎలక్ట్ కైలాస్ అగర్వాల్, ఎం.వీ.వీ. సత్యనారాయణ తదితర క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ మత్స్యకార పాఠశాల చైర్మన్ లయన్ పేర్ల భాస్కర్ రావు, హెచ్ ఎం సత్య వేణి , గాయత్రి , వాగ్దేవి స్కూల్ అధినేత శైలజ , స్కూల్ పిల్లల సమక్షంలో ఘనంగా జరిగింది.

## శ్రీశ్రీశ్రీ బంగారమ్మతల్లి జాతర మహోత్సవంలో పాల్గొన్న వంశీకృష్ణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తూర్పు నియోజకవర్గం 28వ పరిధిలో గల శ్రీ శ్రీ శ్రీ బంగారమ్మ తల్లి పండుగ మహోత్సవంలో భాగంగా ఈరోజు అన్నదాన కార్యక్రమంలో జనసేన విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు , భక్తులు పాల్గొన్నారు.

## వ్యాధులను నివారించే విమలాదిత్యుడు

కాశీ క్షేత్రానికి వెళ్లాలనే ఆలోచన చేయగానే సమస్త పాపాలు నశిస్తాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. అత్యంత ప్రాచీనమైన ఈ క్షేత్రం అనేక విశేషాల సమాహారంగా కనిపిస్తుంది. ఇక్కడ సూర్యభగవానుడు కొలువైన 12 ఆలయాలు కనిపిస్తాయి. ఒక్కో ఆలయంలో సూర్యభగవానుడు ఒక్కో పేరుతో పిలవబడుతూ, పూజాభిషేకాలు అందుకుంటున్నాడు. అలాంటి వాటిలో 'విమలాదిత్యుడు' కొలువైన ఆలయం ఒకటి.

పూర్వం 'విమలుడు' అనే రాజు కుష్ఠువ్యాధితో బాధపడుతూ ఉండేవాడు. దాంతో జీవితం పట్ల విరక్తితో ఆయన భార్యా బిడ్డలను వదిలి కాశీ క్షేత్రానికి చేరుకుంటాడు. ఆదిత్యుని రూపాన్ని ప్రతిష్ఠించి అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తాడు. ఆయన తపస్సుకు మెచ్చిన సూర్యభవానుడు ప్రత్యక్షమై, కుష్టువ్యాధి నుంచి విముక్తుడిని చేస్తాడు. విమలుడు ప్రతిష్ఠించిన మూర్తి .. విమలాదిత్యుడు పేరుతో పూజలందుకుంటుందని అంటాడు. విమలాదిత్యుడిని పూజించినవారికి వ్యాధులు .. బాధలు .. దారిద్ర్య దుఃఖాలు ఉండవని సెలవిస్తాడు. అందువలన కాశీ క్షేత్రానికి చేరుకున్నవారు , ఇక్కడి సూర్య దేవాలయాలను తప్పకుండా దర్శించుకుంటూ వుంటారు.

## ద్వార లక్ష్మీ పూజా ఫలితం

సాధారణంగా అమ్మాయిల వివాహం విషయంలో అనుకోకుండా ఆలస్యం జరుగుతూ ఉంటుంది. మంచి సంబంధాలు రాకపోవడం .. మంచి సంబంధం అనుకున్నది తప్పిపోవడం .. అంతా మాట్లాడుకున్నాక చివరి నిమిషంలో ఏదో ఒక కారణంగా సంబంధాలు చెడిపోవడం జరుగుతూ ఉంటుంది. దాంతో అమ్మాయి తరఫువాళ్లు ఆందోళనకి లోనవుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ద్వారలక్ష్మి పూజ చేయాలని పెద్దలు చెబుతుంటారు.

వివాహం విషయంలో ఆలస్యమవుతున్న యువతులు, తెల్లవారు జామునే నిద్రలేవాలి. గడపను ముందుగా పాలతోను .. ఆ తరువాత నీళ్లతోను తుడవాలి. ద్వారానికి మామిడితోరణాలు కట్టి, గడపకు పసుపు కుంకుమలు పెట్టాలి. ఆ తరువాత రెండు దీపాలు వెలిగించి, గుమ్మానికి రెండు వైపులా ఉంచాలి. లక్ష్మీనారాయణుల అష్టోత్తరాన్ని అంకితభావంతో చదివి గడపకు హారతి ఇవ్వాలి. ఈ విధంగా 16 రోజుల పాటు చేయడం వలన, వివాహం విషయంలో ఎదురవుతున్న ఆటంకాలు తొలగిపోతా యనేది పెద్దల మాట.

# సినిమా



## గోవా ప్రత్యేకత ఏంటి దేవర?

దేవర షూటింగ్ మొదలైన నాటి నుంచి షూటింగ్ అంతా ఎక్కడ జరిగిందంటే? వినిపించే రెండే రెండు లొకేషన్ ప్రాంతాలు హైదరాబాద్, గోవా అన్నది తెలిసిందే. మరికొన్ని సన్నివేశాలు కర్ణాకట తీర ప్రాంతంలో చిత్రీకరించారు. ఈ మూడు తప్ప దేవరకి సంబంధించి ఇంకెక్కడా షూటింగ్ జరగలేదు. విదేశాలకు వెళ్లడం గానీ, తెలంగాణ పరిసరాల్లో ఇంకెక్కాడా షూటింగ్ నిర్వహించడం గానీ ఏం జరగలేదు. ఇక ఏపీ పరంగా చూస్తే రాష్ట్రం ఊసేలేదు. చిత్రీకరణ కూడా క్లైమాక్స్ కి చేరుకుంది. తాజాగా కొత్త షెడ్యూల్ కూడా మళ్లీ గోవాలోనే ప్రారంభమైంది. ఇందులో తారక్ తో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించను న్నారు. వచ్చే వారాంతానికి ఈ షెడ్యూల్ పూర్తవుతుందని సమాచారం. దేవర తీరు చూస్తుంటే హైదరాబాద్ గా కంటే కూడా ఎక్కువగా షూటింగ్ గోవాలోనే జరిగినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ సినిమా తొలి షెడ్యూల్ గోవాలోనే మొదలైంది. అక్కడ షెడ్యూల్ పూర్తయిన తర్వాత హైదరాబాద్ ఆర్ ఎఫ్ సీలో సెట్లు వేసి ఎక్కువగా షూటింగ్ చేసారు. సీ బ్యాక్ డ్రాప్ సన్నివేశాల కోసం బ్లూ మ్యాట్ వేసి చిత్రీకరించారు. అలాగే అల్యూమినియం ఫ్యాక్టరీలో కూడా కొన్ని యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించారు. మత్సకార నేపథ్యం ఉన్న స్టోరీ కావడంతో గోవాలోనే 60 శాతం షూటింగ్ నిర్వహించి ఉండొచ్చు. అయితే షూటింగ్ పరంగా ఏపీని పట్టించుకోకవడం ఆసక్తికరంగా మారింది. 972 కిలోమీటర్ల పొడవున్నతీరప్రాంతం ఏపీ సొంతం. షూటింగ్ కి ఎంతో సౌలభ్యం ఇక్కడ దొరుకుతుంది. అన్ని రకాల వెసులు బాట్లు ఉన్నాయి. ఎంతో మంది మత్స్యకారులు ఏపీలో ఉన్నారు. అన్నింటిని మించి సొంత రాష్ట్రం కూడా. ఇక్కడే షూటింగ్ చేస్తే రాష్ట్రానికి సినిమా రూపంలో కొంత ఆదాయం కూడా సమకూరుతుంది. కానీ దేవర ఆ ఛాన్స్ తీసుకోలేదు. షూటింగ్ అంతా గోవాకే పరిమితం చేసారు. మరి కాన్సెప్ట్ ఆధారంగా గోవా వెళ్లిల్సి వచ్చిందా? గోవా లొకేషన్లు మాత్రమే షూటింగ్ సహకరించి చేసారా? అన్నది తెలియాలి. ఇంకా దేవర రెండవ భాగం కూడా ఉన్న సంగతి తెలిసిందే.



## మనమే బాక్సాఫీస్.. డోస్ పెంచుతున్న శర్వా







టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్.. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం ఒకే ఒక్క జీవితం మూవీతో వచ్చిన శర్వా.. ఇప్పుడ మనమే చిత్రంతో థియేటర్లో సందడి చేస్తున్నారు. శ్రీరామ్ ఆదిత్య తెరకెక్కించిన ఈ సినిమా.. రెండు రోజుల క్రితం థియేటర్లలో విడుదల అయింది. బ్యూటిఫుల్ కృతి శెట్టి హీరోయిన్ గా యాక్ట్ చేసిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టర్ బ్యానర్ పై నిర్మించారు. విడుదలకు ముందే ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేసుకున్న మనమే సినిమా భారీ అంచనాల మధ్య థియేటర్లో రిలీజ్ అయింది. ఫీల్ గుడ్ జానర్ మూవీగా మంచి టాక్ అందుకుంది. సినిమాలో శర్వానంద్ ను కొత్తగా చూసి ఆయన ఫ్యాన్స్ మురిసిపోయారు. డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య ఇచ్చిన ఛార్మింగ్ స్టార్ ట్యాగ్ పెర్ఫెక్ట్ గా సూట్ అయిందని నెట్టింట కామెంట్లు పెట్టారు. కృతి శెట్టి సో బ్యూటి ఫుల్ గా ఉందని తెలిపారు. అయితే అవుట్ అండ్ అవుట్ అయిన ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా నిలిచిన మనమే.. తొలిరోజు మంచి వసూళ్లు సాధించి సత్తా చాటింది. రెండో రోజు కూడా బాక్సాఫీస్ వద్ద ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. ప్రముఖ ఆన్ లైన్ టికెట్ సెల్లింగ్ యాప్ బుక్ మై షోలో అందులో మనమే సినిమా టికెట్స్ తొలి రోజు 55 వేలకు పైగా అమ్ముడయ్యాయి. ఇప్పుడు రెండో రోజు.. ఫస్ట్ డేకి మించి సేల్ అయ్యాయి. 67 వేలకు పైగా టికెట్లను కొనుగోలు చేశారు సినీ ప్రియులు. అంటే తొలి రోజు కన్నా రెండో రోజు 37 శాతం ఎక్కువ మంది సినిమా చూశారన్న మాట. బాక్సాఫీస్ వద్ద వసూళ్లు కూడా ఎక్కువే రాబట్టినట్లు తెలుస్తోంది. అయితే వీకెండ్‌లో ఈ సినిమా మరిన్ని వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని సినీ పండితులు చెబుతున్నారు. ఫీల్ గుడ్ జానర్ మూవీ కనుక ఫ్యామిలీ ఆడియెన్స్ థియేటర్లకు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. వీక్ డేస్ లో ఇదే జోరు కొనసాగితే.. బ్రేక్ ఈవెన్ టార్గెట్ ను ఈజీగా కంప్లీట్ చేసుకుంటుందని అంచనా వేస్తున్నారు. స్టోరీ లైన్ ఇదే.. లండన్ లో చదువుకుని హీరో ఫుల్ చిల్ అవుతుంటాడు. అయితే హీరో ఫ్రెండ్ లవ్ మ్యారేజ్ చేసుకుంటాడు. కానీ అనుకోకుండా ఓ ప్రమాదంలో అతడి భార్య మరణిస్తుంది. దీంతో వాళ్ల కొడుకు బాధ్యతలను హీరో తీసుకుంటాడు. హీరోయిన్ కూడా హీరోకు హెల్ప్ చేస్తుంది. అప్పటికే ఆమెకు ఎంగేజ్మెంట్ అయిపోయి ఉంటుంది. అయినా హీరో, బాబును తన ఇంట్లోనే ఉంచుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? హీరోయిన్ కు కాబోయే భర్త ఏమన్నాడు? హీరో హీరోయిన్లు.. బాబు కోసం ఒక్కటయ్యారా? అనేది మిగతా సినిమా.

## ఒళ్లంతా ముత్యాలతో బేబమ్మ!

తెలుగులో ఫస్ట్ మూవీ ఉప్పెనతో బేబమ్మగా అందరి మనసుల్లో నిలిచిపోయింది కృతి శెట్టి. హీరోయిన్ గా తొలి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. అలా డెబ్యూ మూవీతో హిట్ కొట్టడం చాలా తక్కువమందికి జరుగుతుంటుంది. అంతే కాదు.. తన ఫస్ట్ సినిమా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అయితే ఆ తర్వాత నేచురల్ స్టార్ నాని శ్యామ్ సింగరాయ్ మూవీలో సెకండ్ హీరోయిన్ గా కనిపించి మరో విజయాన్ని అందుకుంది కృతి. యంగ్ హీరో అక్కినేని నాగచైతన్యతో కలిసి బంగార్రాజు సినిమాలో యాక్ట్ చేసి హ్యాట్రిక్ సాధించింది. ఆ మూవీలో తన క్యూట్ లుక్స్ తో అందరినీ మెప్పించింది. ఆ తర్వాత బ్యూటీ నటించిన సినిమాలు ప్రేక్షకులను పెద్ద ఆకట్టుకోలేకపోయాయి. దీంతో వరుసగా ఫ్లాపులతో సతమతవుతున్న ఈ బ్యూటీ.. కోలీవుడ్‌లో అవకాశాలు అందుకుంటు న్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు రీసెంట్ గా తెలుగులో మనమే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జూన్ 7వ తేదీన విడుదలైన ఈ సినిమాలో సుభద్రగా బ్యూటిఫుల్ గా కనిపించి ఆకట్టుకుంది. ఈ మూవీతో పాటు మరికొన్ని చిత్రాల్లో కృతి నటిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ఆ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రా నున్నాయని టాక్ వినిపిస్తోంది. అయితే సినిమాలు చేస్తూనే.. సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉంటోంది కృతి. ఎప్పటికప్పుడు కొత్త కొత్త లుక్స్ పోస్ట్ చేస్తూ ఓ రేంజ్ లో ఫాలోవర్లను పెంచుకుంటోంది అమ్మడు. తన ఫ్రెష్ అండ్ పెప్పర్ లుక్స్ షేర్ చేస్తూ కుర్రాళ్ల మతులు పోగుడుతుంటోంది కృతి శెట్టి. సన్నని నడుముతో మాయ చేస్తుంటోంది. రకరకాల ఔట్ ఫిట్స్ లో సందడి చేస్తుంటోం ది. అందాల అరాచకమంటే ఏంటో చూపిస్తుంటోంది. స్కిన్ షోతో అలరిస్తుం టోంది. గ్లామర్ షో అంటే ఇలా ఉండాలంటూ రుచి చూపిస్తుంటోంది. తన ఫోజు లతో నెట్టింట సెగలు పుట్టిస్తుంటోంది. ఎప్పుటికప్పుడు తన పిక్స్ తో నెట్టింట ట్రెండింగ్ అవుతూనే ఉంటోంది. తాజాగా దివి నుంచి భువికి వచ్చిన ఏంజెల్ లా కనిపించి క్లీన్ బౌల్డ్ చేసింది. వైట్ కలర్ డ్రెస్ పై ముత్యాలతో అదరగొట్టేసింది. సింపుల్ హెయిర్ స్టైల్ తో వేరే లెవల్ లో అందాలు ఆరబోసింది. ప్రస్తుతం ఆమె పిక్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. బేబమ్మ దేవకన్యలా ఉందంటూ కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు. అందానికి ఇమేజ్ అంటూ రచ్చరచ్చ చేస్తున్నారు. లైకుల వర్షం కురిపిస్తూ కామెంట్ల బాక్స్ నింపేస్తున్నారు




## కంపేర్ చేయడం తప్పే.. కానీ ఇంకాస్త బెస్ట్ ఇచ్చుంటే!



అదిరేటి డ్రెస్సు మేమేస్తే బెదిరేటి లుక్కు మీరిస్తే దడా.. పచ్చని చిలుకలు తోడుంటే పాడే కోయిల వెంటుంటే.. ఈ రెండు పాటలు ఇప్పటికీ సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ట్రెండింగ్ అవుతూనే ఉంటాయి. రీల్స్ కూడా కనిపిస్తుంటాయి. మరి ఈ రెండు పాటలు ఏ సినిమాలోనివో తెలుసు కదా? దాదాపు 28 ఏళ్ల క్రితం వచ్చిన భారతీయుడులోని ఆ పాటలతోపాటు టెలిఫోన్ ధ్వని, తెప్పరిల్లి పోయాక, మాయా మశ్చీంద్ర సాంగ్స్ ఎవర్ గ్రీన్ గా నిలిచిపోయాయి. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ తెరకెక్కించిన ఆ సినిమాలోని పాటలకు ఏఆర్ రెహమాన్ అద్భుతమైన మ్యూజిక్ అందించి అదరహో అనిపించారు. ఇప్పుడు భారతీయుడు-2 మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. శంకరే సీక్వెల్ ను కూడా డైరెక్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా.. వచ్చే నెలలో వరల్డ్ వైడ్ గా రిలీజ్ కానుంది. కానీ ఇప్పటికీ భారతీ యుడు సీక్వెల్ పై అంతగా బజ్ క్రియేట్ అవ్వలేదు. మేకర్స్.. ఇప్పటికే సినిమా నుంచి పలు పోస్టర్లను విడుదల చేశారు. యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ బాణీ లు కట్టిన భారతీయుడు-2 ఆల్బమ్ ను చెన్నై లో గ్రాండ్ గా వేడుక నిర్వహించి మరీ రిలీజ్ చేశారు. కానీ నెటిజన్ల నుంచి పాజిటివ్ రెస్పా న్స్ రావడం లేదు. చాలామంది సాంగ్స్ బాగో లేదని కామెంట్లు పెడుతున్నారు. రెహమాన్ అందించిన మ్యూజిక్ తో కంపేర్ చేస్తున్నారు. భారతీయుడులోని అన్ని పాటలు కూడా బాగు న్నాయని చెబుతున్నారు. అప్పట్లో మ్యూజిక్ ఫీల్డ్ లో డేటీఎస్ కొత్త పుంతలు తొక్కుతోంది. ఆ సమయంలో రెహమాన్ సంగీతం అందిం చిన భారతీయుడు సాంగ్స్ తో పాటు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కు వేరే లెవల్‌లో రెస్పాన్స్ వచ్చింది. ఆడియో క్యాసెట్లు కొనుగోలు చేసి అరిగిపోయే వరకు సంగీత ప్రియులు విన్నా రు. ఇప్పటికీ స్పాటిఫై వంటి యాప్స్‌లో విం టూనే ఉన్నారు. దీంతో అంతా రెహమాన్, అనిరుధ్ కంపోజిషన్లు పక్కపక్కన పెట్టి పోలు స్తున్నారు. ఇండస్ట్రీలో ఏ ఇద్దరి వర్క్ ను కూ డా కంపేర్ చేసి చూడడం కరెక్ట్ కాదు. కానీ ఇండియన్-2 విషయంలో అనిరుధ్ నుంచి బెస్ట్ అవుట్ పుట్ ను ఆశించారు ఫ్యాన్స్. కానీ తమ అంచనాలకు తగ్గట్టు పాటలు లేవని అం టున్నారు. అయితే అనేక సాంగ్స్ తో అనిరుధ్ ఇప్పటికే మ్యూజిక్ లవర్స్ ను వేరే లెవల్ లో అలరించారు. కానీ భారతీయుడు-2 సినిమా విషయంలో ఇంకాస్త బెస్ట్‌గా ట్రై చేయాల్సింది. మరి జులై 12వ తేదీన ఆ మూవీ రిలీజ్ అయ్యాక ఏం అవుతుందో చూడాలి.

## విజయ్... మంచి మూవీ మిస్ చేసుకున్నాడుగా!



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ.. ప్రస్తుతం తన అప్ కమింగ్ మూవీస్ పై దృష్టి పెట్టిన విషయం తెలిసిందే. ఇటీవల ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విజయ్.. అనుకున్నంత స్థాయిలో మెప్పించలేక పోయా రు. భారీ అంచనాల మధ్య రిలీజైన ఆ సిని మా.. బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ రెస్పాన్స్ అందు కుంది. ఆ తర్వాత స్మాల్ గ్యాప్ తీసుకున్న విజయ్.. గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ ను కంప్లీట్ చేస్తున్నారు. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా రాబోతున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే గ్లింప్స్ రిలీజ్ కానుంది. ఆ తర్వాత రెండు భారీ సినిమాలను లైన్ లో పెట్టారు దేవరకొండ. రాజాగారు రాణి గారు ఫేమ్ రవికిరణ్ కోలా, టాక్సీవాలాతో ఇప్పటికే హిట్ ఇచ్చిన రాహుల్ సాంకృత్యాన్ తో చెరో మూవీ చేయనున్నారు. అందుకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ ప్రస్తుతం జరుగుతున్నాయి. కొద్ది రోజుల్లో షూటింగ్స్ కూడా స్టార్ట్ కానున్నాయి. అయితే విజయ్ దేవరకొండకు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. సూపర్ హిట్ మూవీ, హారర్ థ్రిల్లర్ అవునులో నటిం చే ఛాన్స్ విజయ్ మిస్ చేసుకున్నారట. నటు డు, డైరెక్టర్‌గా మంచి పేరు సంపాదించుకున్న రవి బాబు అవును సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో నటి పూర్ణ భర్తగా విజయ్ దేవరకొండ నటించాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల ఆయన నటించకపోవడంతో హర్షవర్ధన్ రాణే యాక్ట్ చేశారు. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా.. కమర్షియల్ కూడా మంచి విజయం సాధించింది. దీంతో విజయ్ ఓ సూపర్ హిట్ మూవీ మిస్ చేసుకున్నారని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. అయితే అవునులో విజయ్ ఛాన్స్ మిస్ చేసుకున్న విషయాన్ని రవిబాబే ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అంతేకాదు తనకు విజయ్ కు మధ్య విబేధాలు ఉన్నట్లు వస్తున్న వార్తలపై క్లారిటీ ఇచ్చారు. నువ్విలా సినిమాలో విజయ్ తన వల్ల హర్ట్ అయ్యాడని చాలా మంది రూమర్లు క్రియేట్ చేశారని తెలిపారు. "విజయ్ దేవరకొండ నేను తీసిన నువ్విలా సినిమాలో యాక్ట్ చేశారు. ఆ సమయంలో నా వల్ల విజయ్ హర్ట్ అయ్యాడని కొందరు అంటున్నారు. ఆ తర్వాత మేమిద్దరం కలిసే పనిచేశాం. అంటే మా మధ్య ఎలాంటి ఇబ్బందికర వాతావరణం లేనట్టే కదా.. అలాంటి వార్తలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు" అని తెలిపారు. త్వరలోనే రష్ చిత్రంతో ఈటీవీ విన్ ఓటీటీలో సందడి చేయనున్న రవిబాబు.. ఎలాంటి హిట్ అందుకుంటారో చూడాలి.

# విద్యారంగాన్ని సంస్కరించాలి, సిపిఎస్ రద్దు చేయాలి : ఏపీటీఎఫ్



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలు ఎదురుచూస్తున్న పి.ఆర్.సి కొరకు వెంటనే కసరత్తు ప్రారంభించాలని ఈలోగా మధ్యంతర భృతిని ప్రకటించాలని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కోరారు. ఈరోజు ఆయన శ్రీకాకుళం జిల్లా ఏపీటీఎఫ్ కార్యవర్గ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమానికి సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని, ఉన్నత పాఠశాలలో విలీనం చేసిన మూడు నాలుగు ఐదు తరగతులను తిరిగి మాతృ ప్రాథమిక పాఠశాలలో కలపాలని ఆయన నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని కోరారు. దీనికి కారణం అయిన జీవో నెంబర్ 117ను తక్షణమే రద్దు చేయాలని ఆయన కోరారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యా ఉపాధ్యాయ రంగాల సంస్కరణలను చేపడుతుందని ఎమ్మెల్సీ రఘువర్మ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి మాట్లాడుతూ సీబీఎస్ఈ సిలబస్ ను సీబీఎస్సీ పాఠశాలలకు పరిమితం చేసి మిగిలిన అన్ని పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ను ప్రవేశపెట్టాలని కోరారు. తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులకు బోధ నేతర పనులను అప్పగించవద్దని ఆయన కోరారు. సిపిఎస్ ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విత్తనాన్ని పునరుద్ధరించాలని, ఆయన కోరారు. జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్ మోహన్ అధ్యక్షతన స్థానిక ఎన్జీవో హెూం లో నిర్వహించబడిన శ్రీకాకుళం జిల్లా కార్యవర్గ సమావేశంలో ముందుగా సంతాప తీర్మానాలను ఆమోదించారు. సమావేశంలో కార్యదర్శి నివేదికను ప్రధాన కార్యదర్శి ఎస్ వి అనిల్ కుమార్ ప్రవేశపెట్టారు. గత ఐదేళ్లలో ప్రభుత్వాలు, అధికారులు ఉద్యోగ ఉపాధ్యాయులు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న సందర్భంగా నిరంతరాయంగా ఏపీటీఎఫ్ ఉద్యమ కాగడాగా నిలబడిందని, గత 76 ఏళ్లుగా ప్రభుత్వాల నిర్బంధాలను ఎదుర్కొంటూ విద్య, ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి సలుపుతున్న సంస్థ ఏపీటీఎఫ్ అని పేర్కొన్నారు. అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలకు మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు సానుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా సబ్ కమిటీ మెంబర్లు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి ప్రభుత్వ పాఠశాలలోని ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో సమన్వయ పరుచుకుని విద్య ఉద్యోగ రంగాల సమస్యలను పరిష్కరించాలని ఆశ భావం వ్యక్తం చేశారు. విద్యారంగ ప్రగతి కోసం, విద్యారంగ సమున్నత లక్ష్యాల కోసం ఏపీటీఎఫ్ ఎప్పుడూ ముందుండి పనిచేస్తుందని భక్తులందరూ అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్, ప్రధాన కార్యదర్శి ఎస్ వి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు పి అప్పలనాయుడు, బి ఢిల్లేశ్వర్ రావు,, కే గోపికృష్ణ, బి నేతాజీరావు (ప్రత్యేక ఆహ్వానితులు) కార్యదర్శులు, చావలి శ్రీనివాస్, ఎస్ చాణిక్య, వి నవీన్ కుమార్, దాసరి రామ్మోహనరావు, మక్కా గంగేశ్వరి, రాష్ట్ర కౌన్సిలర్లు, పైడి శ్రీరామమూర్తి, డి చంద్రశేఖర్,, ఐ వాణి, జి రాజేష్,, ఎన్ నీలా మోహన్, కె శాంతారామ్, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి సూర్యనారాయణ, ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ శంకర్రావు , ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు కె కృష్ణమూర్తి, ఎస్ రామారావు, కె రామారావు, పి ఎస్ నాగరాజు వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని ఆరు నెలల్లో రూపురేఖలు మారాలి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గారిని ఈరోజు మాజీ గుంటూరు పార్లమెంట్ సభ్యులు పొలిటికల్ జెంటిల్మెన్ గల్లా జయదేవ్ ఢిల్లీ నివాసంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు బిసి ఫైర్ బ్రాండ్ లీడర్ కర్రి వేణుమాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని నిర్మాణం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే వేగవంతంగా అమరావతి రూపురేఖలు మారాలని ఐదు సంవత్సరాలుగా అనేక ఇబ్బందులకు గురైన రైతులు మరియు ప్రజలు తెలుగుదేశం జనసేన బిజెపి ఎన్డిఏ కూటమి విజయంతో మానసిక విజయం సాధించి ఉన్నారని ఆరు నెలల కాలంలోనే ముఖ్యమైనటువంటి 80 శాతం పూర్తయిన నిర్మాణాలు పూర్తి చేయాలని అలాగే హెూంగార్డు నుంచి పోలీస్ కానిస్టేబులు ఎస్సైలు సీఐలుగా ఉన్న అనేకమంది ప్రభుత్వ పోలీస్ విభాగంలో వారికి గత ప్రభుత్వం అనేక సౌకర్యాలు పూర్తిగా చెల్లించకుండా నిలిపి వేసిందని వీటి విషయాల్లో కమిటీ వేసి పూర్తిగా వారికి న్యాయం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున కర్రీ వేణుమాధవ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడుకి మరియు మంత్రి వర్గానికి అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఏపి జెఏసి



నూతనంగా నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌కి ఏపి జెఏసి పక్షాన చైర్మన్, సెక్రటరీ జనరల్ కె.వి. శివారెడ్డి, జి.హృదయ రాజు ఆధ్వర్యంలో విజయవాడ సి.యస్ క్యాంప్ కార్యాలయంలో కలసి అభినందనలు తెల్పడం జరిగిందని తెల్పారు.

ఈ సందర్భంగా ఇంకా కొన్ని శాఖల ఉద్యోగులు ఉపాధ్యాయులకు జీతాలు అందని విషయం, బకాయిలు చెల్లించాలని మరియు అనేక సమస్యలపై త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని ఏపి జెఏసి నాయకులు సి .యస్ గారికి కోరారు. సి యస్ గారు మాట్లాడుతూ ఎల్లుండి నూతన ప్రభుత్వ ఏర్పాటు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని సిద్ధం చేస్తున్నట్లు, ఉద్యోగ,ఉపాధ్యాయ , పెన్షనర్ల సమస్యలపై జూన్ 12 తర్వాత ప్రత్యేకంగా మీతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి జెఏసి సెక్రటేరియట్ కు చెందిన కో - చైర్మన్లు , డిప్యూటీ సెక్రటరీ జనరల్, వైస్ చైర్మన్ లు, సెక్రెటరీస్, పబ్లిసిటీ సెక్రటరీ లు చంద్రశేఖర్, సేవా నాయక్, శోభన్ బాబు, వెంకటేశ్వర్లు, ప్రభుదాస్, వేణు మాధవ్, ఐ రఘుబాబు, యం. రాజుబాబు,జాని భాష, విద్య, రంగారావు, కిషోర్ కుమార్, సుధాకర్ ,రామకృష్ణ, సుబ్బనారాయణ పాల్గొని ఏపి జెఏసి పక్షాన నూతన సి.యస్ గారికి అభినందనలు తెలిపారు.

# జర్నలిస్టుల మార్గదర్శి.. రామోజీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావుకు విశాఖ జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఎస్వీవీ చానల్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సత్యనారాయణ రాజు, విజన్ దినపత్రిక బ్యూరో రవికాంత్ ఆధ్వర్యంలో విశాఖ పౌర గ్రంథాలయంలో సోమవారం రామోజీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా లీడర్ దినపత్రిక సంపాదకులు వి.వి.రమణమూర్తి మాట్లాడుతూ తెలుగు జర్నలిజం గురించి మాట్లాడాలంటే రామోజీ గురించి చెప్పుకోవాలన్నారు. ఈనాడు సామాన్యుల గుండె చప్పుడుగా మారిందంటే అది రామోజీ కృషే కారణమని కొనియాడారు. ఎన్టీఆర్ విజయంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. మరణానికి ముందే స్మారక చిహ్నం కట్టించుకొన్న గొప్ప వ్యక్తి అని అన్నారు. ప్రతి కష్టాన్నీ దాటుకుంటూ చరిత్రలో నిలిచిపోయారన్నారు.

విజన్ ఎడిటర్ శివశంకర్ మాట్లాడుతూ ఆయన లేకపోవడం తెలుగువారందరికీ తీరని లోటన్నారు. బహుముఖ ప్రజ్ఞ, కఠోర సాధన, ఇవే రామోజీ అస్త్రాలని కొనియాడారు. విశ్వసనీయతకు నిలువుటద్దంలా ఈనాడును మార్చేశారన్నారు. నలుగురు నడిచిన బాట కాదు. కొత్తదారులు సృష్టించడం ఆయన నైజమన్నారు. ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. లక్ష్య సాధనకు దశాబ్దాల పాటు నిర్విరామంగా పరిశ్రమించిన యోధుడన్నారు. ఎస్వీవీ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ఆయన చూపే చొరవ అద్భుతమన్నారు. రైతు బిడ్డగా మొదలై వ్యాపారవేత్తగా రాణించి.. మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించిన రామోజీరావు మరణం తీరని లోటన్నారు. విశాఖ సమాచారమ్ ఎడిటర్ వీరభద్రరావు మాట్లాడుతూ సంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రామోజీ అని అన్నారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకొని జర్నలిజంలో రాణించాలన్నారు. విజన్ ఎడిటర్ రవికాంత్ మాట్లాడుతూ ఈనాడు వార్తలే జర్నలిజం వైపు అడుగులు వేసేలా స్ఫూర్తినిచ్చిందన్నారు.

ఇండియన్ ఎక్స్ప్రెస్ అసిస్టెంట్ ఎడిటర్ జనార్దన్ రావు మాట్లాడుతూ రామోజీరావు జీవితం జర్నలిస్టులకు ఒక నిఘంటువు లాంటిదని అన్నారు. జర్నలిజంలో అనేక సంస్కరణలు చేపట్టిన ఆయన నిత్య స్మరణీయుడని కొనియాడారు.

ఆంధ్ర ప్రభ బ్యూరో గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తెలుగువారి అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. ఆఖరి క్షణం వరకూ ప్రజా శ్రేయస్సు కోసమే పరితపించారన్నారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించారన్నారు. డిడి ఆనంద్ మాట్లాడుతూ ఒక గొప్ప వ్యక్తి కి నివాళి అర్పించే అదృష్టం దక్కింది.

ఫోర్త్ ఎస్టేట్ కి నిజమైన నిర్వచనం రామోజీ అన్నారు స్థానిక పత్రికల సంఘం అధ్యక్షులు పులిగడ్డ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు వార్తలు అందాలి అంటే ప్రజా వాడుక భాష ఉండాలని దిశా నిర్దేశించిన వ్యక్తి రామోజీ అన్నారు.

భాషా సాహిత్యం, నవల సాహిత్యం పెంపొందించిన వ్యక్తి రామోజీ అని కొనియాడారు. సీనియర్ జర్నలిస్టు హరనాథ్ మాట్లడుతూ జర్నలిస్ట్ అంటే పది మందికి మంచి చేయాలి అనే దృక్పథం ఇచ్చిన వారు రామోజీ అని ఆయన రామోజీ అడుగుజాడల్లో నడవాలనీ. వారి ఆశయా సాధనకు కృషి చేయాలనీ కోరారు.

ఏపిడబ్ల్యుజెఎఫ్ ప్రెసిడెంట్ నారాయణ, మాట్లడుతూ విశాఖ లోనే ఈనాడు పుట్టింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ఈనాడు జర్నలిజంలో ఒక డిక్షనరీ అన్నారు.

ఏపీడబ్ల్యూజే విశాఖ కార్యదర్శి చంద్రమోహన్ మాట్లాడుతూ ఎన్ని పత్రికలు వచ్చిన ఈనాడు తెలుగు వారి మనస్సుకు హత్తుకున్నది.జననేత పత్రిక ఎడిటర్ శివారెడ్డి మాట్లడుతూ ఈనాడులో శిక్షణ కోసం గుణ అనే ఒక నిఘంటువు ఏర్పాటు. చేశారనీ గుర్తు చేసుకున్నారు.

చాలా ముందు చూపు , ప్రణాళిక బద్ధమైనది రామోజీ జీవనం అని కొనియాడారు.విశాఖ ఈటివి హెడ్ కూర్మ రాజు మాట్లాడుతూ

రామోజీ జీవితం కొన్ని వేల వ్యక్తిత్వ వికాస పుస్తకాల సమాహారం.

అక్షరాల ద్వారా తెలుగు భాషా వికాసానికి కృషి చేశారు.

విశాఖ గడ్డ నుంచే ఈనాడు ఆవిర్భావం జరిగింది

వారికి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాన్నారు. సీనియర్ జర్నలిస్ట్ చిట్టిబాబు మాట్లాడుతూ ఈనాడులో జర్నలిస్ట్‌గా మొదలు లో పెట్టి మీడియా రంగంలో నిలబడే స్ఫూర్తి నిచ్చారు.

వారి జీవితం నిరంతరం స్ఫూర్తి దాయకం. క్రైమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పూర్వ కార్యదర్శిఏం ఎస్ ఆర్ ప్రసాద్ మాట్లడుతూ రామోజీ జీవితం ఒక ఆదర్శనీయం, వారి అడుగుజాడల్లో నడిచే ప్రతి జర్నలిస్ట్ ఉన్నత శిఖరాలకు వెళ్తారన్నారు. కార్యక్రమంలో విశాఖ సాంస్కృతి పత్రిక ఎడిటర్ సిరేల సన్యాసిరావు, లక్ష్యం పత్రిక ఎడిటర్ రవికుమార్, పబ్లిక్ దినపత్రిక బ్యూరో ఎర్ర నాగేశ్వరరావు, విశాఖ టుడే మహేష్, సూర్య దినపత్రిక బ్యూరో చీఫ్ పీఏ రావు, న్యూస్ 99 దినపత్రిక ఎడిటర్ దొండా రమేష్ వీడియో జర్నలిస్టులు అశోక్ రెడ్డి, మౌలానా, వివిధ పత్రికలు , ఛానెళ్ల పాత్రికేయులు పాల్గొన్నారు.

# రెండు వేర్వేరు ఎయిర్‌పోర్టుల్లో భారీగా బంగారం పట్టివేత




బంగారం ధరలు భారీగా పెరిగిపోవడంతో అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. రోజుకో కొత్త మార్గంలో గోల్డ్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారు కేటుగాళ్లు. అధికారులే కంగుతినేలా వినూత్న రీతిలో బంగారాన్ని దాచి దేశాలు దాటిస్తున్నారు. మరో వైపు అధికార యంత్రాంగం సైతం అదే స్థాయిలో నిఘా ఏర్పాటు చేసింది. ఎక్కడికక్కడ బంగారం అక్రమ రవాణాను బట్టబయలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశంలో భారీగా బంగారం పట్టుబడింది.. రెండు వేర్వేరు విమానాశ్రయాల్లో నిర్వహించిన తనిఖీల్లో రూ.27 కోట్ల విలువైన 45 కిలోల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సోమవారం సీజ్ చేశారు. ఈ మేరకు రెండు ఘటనల్లో పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

చెన్నై విమానాశ్రయంలో సోమవారం కస్టమ్స్ అధికారులు ఓ సిబ్బంది నుంచి 13 కేజీల 24 క్యారెట్ల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు, విమానాశ్రయ సిబ్బంది, ట్రాన్సిట్ ప్రయాణీకులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో కస్టమర్ సపోర్ట్ స్టాఫ్‌గా పనిచేస్తున్న మహ్మద్ బర్కతుల్లా అనే వ్యక్తిని ఇంటెలిజెన్స్‌తో చెన్నై విమానాశ్రయంలో అడ్డుకున్నారు. అతడి వద్ద నుంచి ఎయిర్‌పోర్టు డిపార్చర్ గేట్ వద్ద సోదాలు నిర్వహించి రబ్బర్ పేస్ట్ రూపంలో ఉన్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అతని వద్ద నుంచి పేస్ట్ రూపంలో ఉన్న 36 పౌచులను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ రూ.8.04 కోట్లుగా అంచనా వేశారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

అటు ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలోనూ భారీగా బంగారం పట్టుబడింది. ఇద్దరు విదేశీ మహిళా ప్రయాణికుల వద్ద నుంచి 32.79 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు కస్టమ్స్ అధికారులు. లోదుస్తులు, బ్యాగుల్లో దాచి అక్రమంగా తరలిస్తుండగా అధికారులు సీజ్ చేశారు. పట్టుబడిన బంగారం విలువ రూ.19.15 కోట్లుగా అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఇద్దరు ప్రయాణికుల్ని అరెస్ట్ చేసినట్లు ముంబై కస్టమ్స్ అధికారులు తెలిపారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.ravi kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారు మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.